# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

నవంబర్ - 2015

సంపుటి- 41 సంచిక : 11



## సంపాదక వర్గం

కె.జోజయ్య, ప్రధాన సంపాదకులు
పి.బాబురెడ్డి
ఐ.వెంకటేశ్వరరావు
సిహెచ్.సుభాష్‌చంద్రబోస్
ఎన్.కుమార్ రాజా
టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు
సిహెచ్.శ్రీహరి


ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం అంతర్జాతీయం | -04 |
| బాల్యం బలి కావల్సిందేనా? | -05 |
| కలెక్టర్ గారితో కబుర్లు | -07 |
| మాతృభాషలో విద్య నేర్పితేనే.... | -09 |
| ప్రభుత్వ టీచర్లు కన్ను తెరిస్తే | -10 |
| పరీక్షా విధానంలో సంస్కరణలు | -11 |
| మార్గదర్శి (కథానిక) | -13 |
| చైతన్యాన్ని పెంచిన మహిళా టీచర్ల... | -15 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | -16 |
| మండల / పట్టణ కౌన్సిల్ .... | -18 |
| ప్రశ్నోత్తరాలు | -19 |
| సదస్సులు - సమావేశాలు | -21 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | -23 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ 650-00 |
| సం॥ చందా | : | ₹ 150-00 |
| విడిప్రతి | : | ₹ 15-00 |

SBI Online
A/c No. 30206957939



ఐక్య ఉపాధ్యాయ
యుటిఎఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి,
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2573763
Website : www.aputf.org.
E-mail:ikyopadhyaya1975@gmail.com


# రేపటి పౌరులే నేటి బాలలు

"రేపటి పౌరులు తయారయ్యేది పాఠశాలల్లోనే ". రేపటి తరం ప్రతినిధులైన నేటి బాలలు ఎలా ఉన్నారు? వారి కోసం మనం ఏం చేస్తున్నాం?

ప్రతి నవంబర్ 14న పిల్లల పండుగ జరుపుకొంటాం. పాఠశాలల నుండి ప్రధానమంత్రి దాకా పిల్లల గురించే మాట్లాడుకుంటాం. వారి అభివృద్ధిపై అనేక సందేశాలిస్తుంటాం.

అయినా నేడు మన దేశంలో 1.2 కోట్లమంది బడిలో ఉండాల్సిన పిల్లలు పనిలో వున్నారు. సంవత్సరంలో 2.7కోట్లమంది పుడుతుంటే వారిలో 20లక్షలమంది కనీస వైద్యం అందక 5వ పుట్టిన రోజులోపు మరణిస్తున్నారు. అభివృద్ధివైపు పరుగులు తీస్తున్నామని ఒకవైపు నాయకుల ప్రకటనలు వస్తుంటాయి. మరోవైపు బాలల్లో 20కోట్లమంది పౌష్టికాహార లోపంతో అనారోగ్యంపాలు అవుతున్నారు. ప్రపంచశిశు మరణాల్లో 20% మన దేశంలోనే.

ఆంధ్రప్రదేశ్‌లో 5-14 వయస్సు పిల్లలు 88,08,502మంది ఉంటే వారిలో 3,50,422 అంటే 4.3% బాల కార్మికులున్నారు. జాతీయ సగటు 3.5 శాతం కంటే 6 జిల్లాల్లో ఎక్కువగా ఉన్నారు. బాలకార్మికుల్లో 5-9 సం॥ వయసు పిల్లలు 1.63%, 10-14 వయస్సు పిల్లలు 6.74% ఉన్నారు.

బడిఈడు పిల్లలందరికీ చదువు అందిస్తామని ఆరు దశాబ్దాలుగా చెబుతూనే ఉన్నారు. విద్యాహక్కు చట్టం వచ్చినా అది అమలు కాలేదు. అక్షరాస్యతలో ఆంధ్రప్రదేశ్ 31వ స్థానంలో ఉంది. ఒకటవ తరగతిలో చేరిన విద్యార్థులు 10కి చేరేలోగా 26.83% డ్రాపౌట్ అవుతున్నారు. ఎస్‌సిల్లో 34.99%, ఎస్‌టిల్లో 60.37%గా ఉంది.

4 సంవత్సరాల్లో 100 శాతం అక్షరాస్యత సాధిస్తామని ముఖ్యమంత్రిగారు ప్రకటిస్తున్నారు. మరోవైపు రేషనలైజేషన్ పేరుతో పాఠశాలలు మూతవేస్తున్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావల్సిన నిధులు కోత పెట్టడంతో మధ్యాహ్న భోజన పథకం. ఎస్ఎస్ఏ, ఆర్ఎంఎస్ఏ లాంటి వివిధ పథకాలు కుంటుబడుతున్నాయి. డిఎస్‌ఇ జరిగినా పోస్టింగ్‌లు ఇవ్వక వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నిధులు కోతతో మౌలిక వసతులు లేవు. టీచర్లు లేక కంప్యూటర్ విద్య మూతబడింది.

ఇంగ్లీషు మీడియం, డిటెన్షన్ విధానం, హాస్టల్స్ మూతలతో పేద విద్యార్థులకు అండగా ఉన్న ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యం అవుతోంది. అంగన్వాడీ నుండి యూనివర్శిటీ విద్య వరకు కార్పొరేట్ వారిని సామాజిక బాధ్యతగా విద్యను మీరే తీసుకోండంటూ ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పకొంటోంది.

విద్య వ్యాపారంగా మారడంతో పిల్లల్లో నైతిక విలువలు, ప్రజాస్వామ్య లక్షణాలు మృగ్యమైపోతున్నాయి. మార్కులు, గ్రేడుల కోసం ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

ఎల్‌కెజి నుండి ఇంజనీరింగ్ దాకా చదివినా ఇంగ్లీషులో కమ్యూనికేటివ్ స్కిల్స్ నేర్చుకోవలసిందే. తల్లిదండ్రులు తమ పిల్లల కోసం సర్వం దారపోస్తున్నారు. నాణ్యతగల చదువు కోసం వెతుకుతున్నారు. కార్పొరేట్ ప్రచార భ్రమల్లో అప్పులుచేసి లక్షల రూపాయలు ఫీజులు కడుతున్నారు.

అదుపు చేయాల్సిన ప్రభుత్వాలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నాయి.

సమాజాభివృద్ధికి కీలకమైంది విద్య, అలాంటి విద్యారంగం కార్పొరేట్‌మయం కావడంతోపాటు కాషాయీకరణ చెందుతోంది. దీని పరిణామాలు భవిష్యత్ భారత దేశంపై ఉంటాయి.

ఈ దశలో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవలసిన అవసరం ఎంతైన ఉంది. ప్రజల భాగస్వామ్యంతో మాత్రమే అది సాధ్యమవుతుంది. ఉపాధ్యాయులుగా మనం ప్రజలతో మమేకమై పని చేయడం ద్వారా దీన్ని సాధించగలం. ప్రజాస్వామిక విలువలతో కూడిన నాణ్యమైన విద్య సాధనకోసం ప్రజలతో కలిసి పనిచేద్దాం.

# జాతీయం అంతర్జాతీయం

## సాహిత్యకారుల నిరసన గళం

సాహిత్య అకాడమీ అవార్డులు వెనక్కి ఇచ్చేయడం ద్వారా భారతీయ రచయితలు దేశం గర్వించదగ్గ పనిచేశారు. భావప్రకటనా స్వేచ్ఛ మీద జరిగే దాడులకు పరాకాష్టగా కల్‌బుర్గి హత్యోదంతంపై ఉవ్వెత్తున స్పందించారు. సాహిత్య అకాడమీ గ్రహీత కల్‌బుర్గిపై సాహిత్య అకాడమీ స్పందించకపోవడాన్ని నిరసిస్తూ రచయితలు భాష, ప్రాంతం హద్దులు దాటి చేతులు చేతులు కలిపి నిలబడ్డారు. గొంతుగొంతు కలిపారు. కల్‌బుర్గి హత్యపై విచారణ నత్తనడకన సాగడంపై కన్నడ రచయితలు తమ కన్నడ సాహిత్య పరిషత్ అవార్డులు వెనక్కి ఇవ్వడంతో ఈ నిరసన మొదలైంది. ప్రొ॥ చంద్రశేఖర్ కర్నాటక అత్యున్నత పురస్కారం పంపా అవార్డును, తరువాత హిందీ రచయిత ఉదయ్‌ప్రకాష్ తన అవార్డు వెనక్కిచ్చేశారు. దీంతో ఊపందు కొని హిందీ, మళయళం, మరాఠీ, కన్నడ, పంజాబీ, ఉర్దు, బెంగాలీ, గుజరాత్, అస్సామీ, తెలుగు, ఇంగ్లీషు రచయితలు తమ అవార్డులు వెనక్కి పంపారు. సాహిత్య అకాడమీ మాజీ కార్యదర్శి సచ్చిదానందన్ అకాడమీతో తనకున్న అన్ని బాధ్యతలను వదులుకొన్నారు. తెలుగు రచయితలు కాత్యాయని విద్మహే, భూపాల్‌రెడ్డిలు అదే బాటలో నడిచారు. భావప్రకటనా స్వేచ్ఛను నులిమేస్తున్న ప్రభుత్వ చర్యలు నిరసిస్తూ సాహిత్యకారులు దేశవ్యాప్తంగా లేవనెత్తిన చర్చ ప్రజాస్వామిక వాదులకు స్ఫూర్తినిస్తున్నది.

## అతిపెద్ద వ్యాపార సరళీకరణ ఒప్పందం

అక్టోబర్ 5న 12 దేశాల వాణిజ్యమంత్రులు ప్రపంచంలో అతిపెద్ద వ్యాపారసరళీకరణ ఒప్పందం ప్రకటించారు. దీన్ని ట్రాన్స్ పసిఫిక్ భాగస్వామ్య (టిపిపి) ఒప్పందం అంటారు. దాదాపుగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 40% ఈ ఒప్పంద పరిధిలోకి వస్తుంది. పాల ఉత్పత్తుల నుండి, బ్యాంకింగ్, మందుల వరకు అన్ని అంశాలు ఈ ఒప్పందపు పరిధిలోకి వస్తాయి. గత 5 సంవత్సరముల నుండి ఈ ఒప్పంద విషయమై రహస్య చర్చలు జరగడం వివాదస్పదంగా మారింది. చైనా ఆధిపత్యం నివారించడానికి ప్రధానంగా ఇది రూపొందినా కార్పొరేట్ దిగ్గజాలకు అనుకూలంగాను, చిన్న వ్యాపారస్థులకు ప్రతిబంధంకం గాను కానుంది. ఒబామా తన విజయంగా చెప్పుకొంటున్న అమెరికా లోనే కార్మికులు, సంఘాలు, హక్కుల వేదికలు, పర్యావరణ వేత్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అమెరికాలో దీనికి అనుకూలంగా చట్టం చేయడం కోసం NIKE లాంటి దిగ్గజసంస్థలు రిపబ్లికన్లకు, డెమోక్రట్లకు భారీ మొత్తంలో ముడుపులు అందజేస్తున్నాయి.

## శరణార్థులకై అంతర్జాతీయ సహకారం

సిరియా నుంచి వస్తున్న శరణార్థుల పిల్లలకు చదువుకొనేందుకు సరైన ఏర్పాట్లు చేయాలని లెబనాన్ బీరుట్‌లో జరిగిన ఉపాధ్యాయ సదస్సు కోరింది. 2,00,000మంది సిరియన్ పిల్లలు లెబనాన్ స్కూళ్ళలోకి వచ్చారు. నాసిరకమైన భవనాలు, కిక్కిరిసిన తరగతి గదులు, బోధనా సామగ్రి కొరత నాణ్యమైన విద్య అందించడానికి అవరోధంగా వున్నాయి. ఇంకా 3 లక్షల శరణార్థులు బడిబయటే వున్నారు. సిరియా శరణార్థుల బాలలు లెబనాన్, జుర్డాన్, ఇరాక్, టర్కీలలో ఎక్కువగా వున్నారు. ఐక్యరాజ్యసమితి ఎక్కువ మొత్తంలో అంతర్జాతీయ నిధి వీరి కోసం అందించాలని సదస్సు కోరింది. లెబనాన్ పెద్ద ఉపాధ్యాయ సంఘం The teachers' Union కు 35000 సభ్యత్వం వుంది. అందులో ఎక్కువమంది ప్రైవేట్ ఉపాధ్యాయులే.

## అర్జెంటైనాలో ఉచిత ఉన్నత విద్యకై చట్టం

అక్టోబర్ 28న అర్జెంటైనా సెనేట్ ఉచిత ఉన్నత విద్యా చట్ట సవరణకి ఆమోదం తెలిపింది. ఈ సవరణతో ఉన్నత విద్యకు ఆర్థిక నిధులు అందించడం ప్రభుత్వ బాధ్యతగా వుంటుంది. ఇది చారిత్రకమైన ముందడుగుగా అక్కడి సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. విద్యా ప్రైవేటీకరణకు, వ్యాపారీకరణకు వ్యతిరేకంగా జరిగిన అనేక పోరాటాల ఫలితంగా ఈ విజయం లభించిందని లాటిన్ అమెరికా ఉన్నత విద్యా కో-ఆర్డినేటివ్ కార్లోస్ తెలిపారు.

## యూరప్ సంక్షోభం - ప్రైవేటీకరణ దిశగా విద్య

ఆర్థిక సంక్షోభ పరిస్థితులలో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టక పోవడం మొత్తం యూరప్ ప్రభుత్వ విద్యావ్యవస్థ మనుగడకు సవాలుగా మారింది. టీచర్లకు తక్కువ జీతాలు, దుర్భర పని పరిస్థితులు, టీచర్ల పట్ల గౌరవం లేకపోవడం తదితర కారణాల వల్ల కొత్తవారు ఈ వృత్తిలోకి రావడం తగ్గిపోతున్నది. దీనికి సమాంతరంగా మధ్య, తూర్పు యూరప్ (Central and Eastern Europe) దేశాల్లో టీచర్ల జీతాలు తగ్గించడం, పని పరిస్థితులు గారికి వదిలేయడంతో టీచర్లు వృత్తిని వదిలేటట్లుచేసి ప్రైవేటుకు అప్పచెప్పాలనే వైఖరిని ప్రభుత్వాలు అను సరిస్తున్నాయి. బుఖారెస్ట్‌లో జరిగిన సదస్సులో విద్య ప్రభుత్వం అందరికీ అందించేదిగాను, నాణ్యమైనదిగాను, ఉపాధికి తోడ్పడేదిగాను ఉండాలని సిసిఇ దేశాల సంఘాలు డిమాండ్ చేశాయి. ఉపాధ్యాయులు ప్రైవేట్లు చెప్పడం మానేసి ప్రభుత్వ విద్య బలోపేతానికి నిబద్ధతతో పని చేయాలని పిలుపునిచ్చారు.

## పాఠకుల అభిప్రాయాలు

విద్యావికాస వేదిక ఏర్పాటు ఆహ్వానించదగినది. అందర్నీ కలుపు కొని ప్రభుత్వ విద్యను కాపాడేందుకు గట్టికృషి చేయాలి.

**- టి.రమేష్, విజయనగరం జిల్లా**

డెంగ్యూ వ్యాధి మీద డా॥ ఎం.వి.రమణయ్య రాసిన వ్యాసం బాగుంది. అనేక అనుమానాలు తీరాయి. సామాజిక బాధ్యతలో కూడిన పరిష్కారం సూచించారు. **- పి.శ్రీనివాసులు, ప్రకాశం జిల్లా**

ఐక్యఉపాధ్యాయలో వస్తున్న వ్యాసాలు పాఠకులకు ప్రస్తుత పరిణామాల పట్ల ఎప్పటికప్పుడు అవగాహన కల్గిస్తున్నాయి. సంపాదకవర్గానికి ధన్యవాలు. **-బి.కోటేశ్వరరావు,అనంతపురం జిల్లా**

ఉపాధ్యాయ సాధికారితకై వరల్డ్ ఎడ్యుకేషన్ ఫోరమ్ ప్రకటించిన ఇంచియాన్ డిక్లరేషన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పక అమలు చేయాలి. ఉపాధ్యాయ సాధికారితపై ఎడిటోరియల్ మరియు నాగటి నారాయణ గారి వ్యాసం ఉపాధ్యాయులను చైతన్యపరిచేదిగా వుంది.

**- ఎన్.నర్సింహాచారి, కర్నూలు**

# బాల్యం బలి కావలసిందేనా?



జి.సి.మధుసూదనరావు
నెల్లూరు జిల్లా

**భా**వి భారత పౌరులు, భారత దేశపు భవిష్య నిర్మాణ కర్తలు అయిన ఆ చిన్నారులు తల్లి దండ్రుల ప్రేమ అనే పూదోటలో విరిసీ వికసించ వలసిన వారు. నిర్మలమైన నవ్వుతో, పాలబుగ్గలతో కేరింతలు కొడుతూ పలకా బలపం పట్టాల్సిన ఆ చిన్నారుల వదనంలో విషాదం అలుముకొంటోంది. పాలబుగ్గలు కరిగిపోతున్నాయి. భుజాలపై బరువుతో నో లేదా ఏదో ఒక పని చేస్తూ తమ వయసు పిల్లలు బడికి వెళ్తుంటే ఆశగాను, తల్లిదండ్రులతో ఆనందంగా వెళ్ళేవారి వైపు ఆశ్చర్యంగాను, తినేవారి వంక ఆబగానూ చూస్తూ పిల్లలు కనిపిస్తారు. తమ బాల్యం పనిలో బలికావల్సిందేనా అంటూ వారి పాలిపోయిన జీవంలేని చూపులు మనల్ని ప్రశ్నిస్తాయి.

**బాలకార్మికులు-గణంకాలు:**

అంతర్జాతీయ కార్మిక వ్యవస్థ ప్రకారం 24.6 కోట్ల మంది బాల కార్మికులు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారని అంచనా. వీరిలో ప్రమాద కర పనులు చేస్తున్న 18కోట్లమంది 14 సం॥లలోపు వారే. ఐక్య రాజ్యసమితి బాలల నిధి లెక్కల ప్రకారం 5-14 సం॥లోపు వయస్సు ఉన్న బాలలు 3 నుండి 5 కోట్లమంది తమ రెక్కల కష్టంతో జీవనాన్ని సాగిస్తున్నారు.

**భారతదేశం - బాల కార్మికులు :**

దేశంలో బాలకార్మికుల సంఖ్య 1.25 కోట్లు అంటూ ప్రభుత్వం అంటే ఈ సంఖ్య ఇంకా ఎక్కువే అని స్వచ్ఛంద సంస్థలు అంటున్నాయి. జనాభా లెక్కల ప్రకారం దేశంలో బాలకార్మికులు 6.4% అని సర్వేలు అంటున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రపంచంలోనే మొత్తం బాలకార్మికుల్లో 4వ వంతు మనదేశంలోనే ఉన్నట్లు అంచనా. సైకిళ్లు, మోటారు సైకిళ్ల మరమ్మతు దుకాణాలు, నేతపని, గాజుపని, టపాకాయల తయారీ వంటి పరిశ్రమల్లో తెల్లారిపోతున్న బాలల బ్రతుకుల లెక్కేలేదు. ఇక మన రాష్ట్రంలో 2010 జనాభా లెక్కల ప్రకారం 10 లక్షలు. కాని ఈ సంఖ్య ఇంకా ఎక్కువేయని స్వచ్ఛంద సంస్థలు అంటే కాదు ఉమ్మడి రాష్ట్రంలో 6,61,940మంది బాల కార్మికులు ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.




**ఎవరికీ పట్టని సమస్య :**

బహిరంగంగా బాలకార్మికుల గురించి సమర్ధించే వారు లేకపోయి నప్పటికీ బాలల దయనీయ పరిస్థితిని తప్పించేందుకు ఎవరూ చిత్తశు ద్ధితో మనసు పెట్టి ఆలోచించకపోవడం విచారకరం. ఇందులో రెండు రకాల ఆలోచనలు ఉన్నాయి. ఒకటి బాలకార్మికుల సమస్యను సంపూ ర్ణంగా నిర్మూలించడం. రెండు - సమస్యలను తాత్కాలికంగా కొంత నియంత్రించి దీర్ఘకాలంలో పూర్తిగా నిర్మూలించడం. కానీ అది ఎలా సాధ్యం అన్నదే అసలు సమస్య. వివిధ పరిశ్రమలలో బాలకార్మికుల వినియోగంపై పూర్తి నిషేధాన్ని విధించే దెవరు? ఉపాధి పోగొట్టుకున్న బాలలందరినీ వెంటనే ఎవరు ఆదరిస్తారు? వారికి సౌకర్యాలు ఎవరు కల్పిస్తారు? వారి తల్లిదండ్రుల ను ఎవరు కౌన్సిలింగ్ చేస్తారు? వారి పరిస్థితి ఏమిటి? లాంటి వాటికి సమాధానాలు సరియైన స్థాయిలో లేవు. అందుకే బాలకార్మికుల నిషేధం కాగితాలకే పరిమితమవుతున్నది.

**బాలకార్మికులు పని ప్రదేశాలు :**

అంతర్జాతీయ కార్మిక సమావేశం-1983 బాలశ్రామికుల వృత్తులను 5 రకాలు విభజించింది.

1. **గృహ సంబంధిత పనులు :** ఇల్లు శుభ్రం చేయడం, వంట చేయడం, బట్టలు ఉతకడం మొదలైనవి.
2. **వేతనం లేనటువంటి గృహ సంబంధిత పనులు :** కట్టెలు కొట్టడం, నీళ్ళు తోడడం ఇతరుల కోసం చిన్నచిన్న పనులు చేయడం.
3. **వెట్టిచాకిరి :** కుటుంబంలోని పెద్దలు చేసిన అప్పులు తీర్చడానికి పిల్లలను పణంగా కుదువపెట్టి వారిచేత పని చేయించడం.
4. **వేతనంతో కూడిన పని :** వేతనం కోసం రోజులో కొంత భాగం పని చేయడం. అవి ఇతర ఇళ్ళల్లో పనులు, ఫ్యాక్టరీలో పనులు మొదలైనవి.
5. **చిల్లర పనులు :** బూట్ల పాలిష్, చిత్తుకాగితాలు ఏరుకోవడం, హొటళ్ళలో పనిచేయడం.

**బాలకార్మిక వ్యవస్థ - దుష్ఫలితాలు :**

బాలల బాల్యం శ్రమకు లోనుకావడం తో వారు శారీరక మానసిక ఎదుగుదలను కోల్పోతున్నారు. పిల్లల్లో సహజంగా ఉన్న నైపుణ్యాలు తగ్గిపోతున్నాయి. పిల్లలు క్రానిక్ బ్రాంకైటిస్, క్షయ, అస్తమా, వెన్ను సంబంధ బాధలు, అంధత్వం వంటి కంటి సమస్యలు, పెరుగుదల ఆగిపోవటం, చర్మవ్యాధులు, టెటనస్, సంపర్కం వలన సంక్రమించే వ్యాధులు, ఎయిడ్స్‌లతో బాధపడుతున్నారు. భావిభారత మానవ వనరులు ఇలా బలహీనమై సమాజ అశాంతికి కారణమవు తున్నాయి.

**బాలకార్మిక చట్టాలు :**

బాలల సంక్షేమం కోసం అనేక చట్టాలు ఏర్పడినాయి. 1890లో గార్డియన్ అండ్ వార్డ్సు చట్టం, స్వాతంత్ర్యం తరువాత రాజ్యాంగంలోని 24,21ఎ 45 అధికరణాలు బాలల చేత పనులు చేయించరాదని తెలుపుతున్నాయి. కర్మాగారాల చట్టం 1948, గనుల చట్టం 1952, హిందూ అడాప్షన్ అండ్ మెయింటెనెన్స్ చట్టం 1956, ప్రొబేషన్ ఆఫ్ అఫెండర్స్ చట్టం 1958, ది ఆర్గనైజేషన్ అండ్ చారిటబుల్ హోమ్ చట్టం 1960, వెట్టిచాకిరి నిషేధ చట్టం 1976, బాల కార్మిక నిషేధ చట్టం 1986, బాలల నేరన్యాయ సంరక్షణ చట్టం 2000, ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం 2009 సైతం బాలకార్మిక వ్యవస్థను నిషేధిస్తున్నాయి. దేశంలో, రాష్ట్రంలో ఇలాంటి చట్టాలకు కొదవలేదు. వాటిని సక్రమంగా అమలు చేయాలనే చిత్తశుద్ధి లేకపోవడం వల్లే

# శైశవ గీతి

పాపం, పుణ్యం, ప్రపంచమార్గం
కష్టం, సౌఖ్యం, శ్లేషార్థాలూ
ఏమీ ఎరుగని పూవుల్లారా,
అయిదారేడుల పాపల్లారా!

మెరుపు మెరిస్తే,
వాన కురిస్తే,
ఆకసమున హరివిల్లు విరిస్తే
అవి మీకే అని ఆనందించే
కూనల్లారా!

అచ్చటి కిచ్చటి కనుకోకుండా
ఎచ్చటెచటికో ఎగురుతుపోయే,
ఈలలు వేస్తూ ఎగురుతుపోయే
పిట్టల్లారా!
పిల్లల్లారా!

గరికపచ్చ మైదానాల్లోనూ
తామరపూవుల కోనేరులలో,
పంటచేలలో, బొమ్మరిళ్ళలో,
తండ్రి సందిటా, తల్లి కౌగిటా,
దేహధూళితో, కచభారంతో,
నోళుల వ్రేళులు, పాలబుగ్గలూ,
ఎక్కడ చూస్తే అక్కడ మీరై
విశ్వరూపమున విహరిస్తుండే
పరమాత్మలు
ఓ చిరుతల్లారా!

మీదే, మీదే సమస్త విశ్వం!
మీరే లోకపు భాగ్యవిధాతలు!
మీ హాసంలో మెరుగులు తీరును
వచ్చేనాళ్ళ విభాప్రభాతములు!
ఋతువుల రాణీ వసంతకాలం
మంత్రకవాటం తెరుచుకునీ,
కంచు వృషభముల అగ్నిశ్వాసం
క్రక్కేగ్రీష్మం కదలాడీ,
ఏళ్ళూ, బయళ్ళూ, ఊళ్ళూ, బీళ్ళూ
ఏకంచేసే వర్షాకాలం,
స్వచ్ఛ కౌముదుల శరన్నిశీథినులు,
హిమానీ నిబిడ హేమంతములు,
చలివడకించే శైశిరకాలం
వస్తూ పోతూ దాగుడు మూతల
క్రీడలాడుతవి మీ నిమిత్తమే!
ఇవాళలాగే ఎప్పుడు కూడా
ఇనబింబం పయనించు నింగిపై!
ఎప్పుడు కూడా ఇవాళలాగే
గాలులు వీచును, పూవులు పూచును!
నాకు కనంబడు నానాతారక,
లనేక వర్ణా, లనంత రోచులు
దిక్కుదిక్కులా దివ్యగీతములు
మీరూ వీటికి వారసులే! ఇవి
మీలో కూడా మిలమిలలాడును!
నా గత శైశవ రాగమాలికల
ప్రతిధ్వనులకై,
పోయిన బాల్యపు చెరిగిన పదముల
చిహ్నాల కోసం,
ఒంటరిగా కూర్చుండి ఊరుపులు
కదిలే గాలికి కబళము నిస్తూ,
ప్రమాద వీణలు కమాచి పాడగ
సెలయేళ్ళను, లేళ్ళను లాలిస్తూ,
పాతాళానికి పల్టీకొట్టీ
వైతరణీనది లోతులు చూస్తూ,
శాంతములే, కేకాంతముగా, ది
గ్భ్రాంతిలో మునిగి గుటకలు వేస్తూ,
మెటిక విరిస్తూ ఇట కూర్చుండిన
నను చూస్తుంటే నవ్వొస్తోందా?
ఉడుతల్లారా!
బుడతల్లారా!
ఇది నా గీతం, వింటారా?

\- శ్రీశ్రీ



బాలల కార్మిక వ్యవస్థ నిరాటంకంగా కొనసాగుతోంది. భారతీయ న్యాయవ్యవస్థ కూడా బాల కార్మికుల విషయంలో నిస్సహాయస్థితిలో ఉందని చెప్పకతప్పదు.

విద్యే పరిష్కారం :

బాలకార్మికుల సమస్య నిర్మూలన మాటలతో అయ్యే పనికాదు. అందుకు ప్రభుత్వం చెయ్యవలసినదెంతో వుంది. ముందుగా పనిచేసే **వయసులో ఉన్నవారందరికి ఉపాధి కల్పించాలి. భూ సంస్కరణలు అమలు చేయాలి. పిల్లలతో పాటు పెద్దలందరికీ కూడా అర్థవంతమైన విద్యను అందజేయాలి.** ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం పాలు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం, వేరుశెనగముద్దలు పిల్లలకు అందించాలి. కనీసం తిండికోసమైన పేద తల్లులు తమ బిడ్డలను పాఠశాలలకు పంపుతారు. పాఠశాలల్లో పని విద్యను నేర్పించాలి. విద్యకు తగ్గ ఉపాధి కల్పించాలి. తమ ప్రాంతంలో, గ్రామంలో బాలకార్మికుడు వుంటే తమకు అవమానంగా, అప్రతిష్టగా ప్రజాప్రతినిధులు భావించేలా చేయాలి. తమ పాఠశాల పరిధిలో డ్రాప్‌అవుట్ ఉంటే అది తమ బాధ్యతారాహిత్యంగా ఉపాధ్యాయులు భావించాలి. ప్రభుత్వం నిరంతర తనిఖీలు, బాలల సంక్షేమంపై దృష్టి కేంద్రీకరించాలి. సేవాసంస్థలు మరింత అంకిత భావంతో బాలలను కాపాడాలి, ఆదుకోవాలి వారికి దాతలు సహకరించాలి. బాలల హక్కులను పరిరక్షించి రేపటి పౌరులుగా వారిని తీర్చిదిద్దవలసిన బాధ్యత ఒక్క ప్రభుత్వంపైనే కాదు అందరిపైన వుందని గ్రహించాలి. "వందమాటలకంటే ఒకచేత మేలు" అనే రీతిలో మనమంతా బాలలు అందించే సేవలను మానవ తతో నిషేధిస్తే బాల కార్మికులుండరు. బాలల వికాసమే సమాజ వికాసం.

# కలెక్టరు గారితో కబుర్లు



ఎంవిఎస్ శర్మ, ఎమ్మెల్సీ

ఈ మధ్య ఒక జిల్లా కలెక్టరు గారితో చర్చ ఇంటరెస్టింగ్‌గా జరిగింది. ఈనాటి విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న గందరగోళానికి అది అద్దం పట్టేలా వుంది. ఈ మధ్య ప్రభుత్వమే విద్యారంగంలోని కొన్ని సమస్యల్ని లేవనెత్తి విస్తృతంగా చర్చ జరపాలని నిర్ణయించింది. ఆ చర్చ ఇంకా కొనసాగుతోంది. ఆ నేపథ్యంలో కలెక్టరు గారిని కలిశాను నేను.

"ఏమండీ! మన గవర్నమెంట్ స్కూళ్లలో ఫీజు లేదు; ఉచితంగా పుస్తకాలిస్తున్నాం; యూనిఫాంలు ఇస్తున్నాం; మధ్యాహ్నం ఉచిత భోజనం ఉంది; టీచర్లని రిక్రూట్ చేస్తున్నాం; బిల్డింగ్‌లు కట్టించాం; అయినా ఎన్‌రోల్‌మెంట్ తగ్గిపోతోంది; లోపం ఎక్కడుందంటారు?" అని కలెక్టర్‌గారు అడిగారు. "ఇన్నీ చెప్పి చివర్న చెప్పదలచుకున్నది చెప్పకుండా నన్నడుగుతారెందుకు? అదీ మీరే శెలవివ్వండి" అన్నాను.

"అదేనండీ మీతో చిక్కు. ఎప్పుడూ గవర్నమెంట్ టీచర్లని వెనకేసుకొస్తారు మీరు. వాళ్లేగనక తిన్నగా పాఠాలు చెప్తే ప్రైవేట్ స్కూళ్లకి పేరెంట్స్ ఎందుకు పోతారు? మీరు నిజాయితీగా సమాధానం చెప్పండి?" అని కలెక్టరుగారు రెట్టించారు.

"పని చెయ్యకుండా ఎగ్గొట్టే వాళ్లనీ, పాఠాలు చెప్పకుండా కాలక్షేపం చేసే వాళ్లనీ, అవినీతి పద్ధతులకి దిగజారిన వాళ్లని నేనుగాని, మా పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగాని ఎప్పుడైనా ఎక్కడైనా వెనకేసుకొచ్చిన దాఖలా చూపించగలరా?" అని బదులిచ్చేను.

"మీరు ప్రిన్సిపుల్స్ ప్రకారమే ఉంటారండీ! అందుకే మిమ్మల్ని అడుగుతున్నాను. గవర్నమెంట్ టీచర్లు తిన్నగా పనిచేస్తే విద్యారంగం పరిస్థితి ఇలా ఎందుకు తయారౌతుంది?" అన్నాడాయన.

"అంకితభావంతో పనిచేసే టీచర్లు ఎవరూలేరా? అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఎన్‌రోల్‌మెంట్ తగ్గిపోతోందా? అడ్మిషన్ల సంఖ్య పెరిగిన స్కూళ్లు లేవా? చెప్పండి సార్!" అన్నాను. కలెక్టరుగారు మౌనం వహించారు.

"అన్ని డిపార్టుమెంట్లలో మాదిరిగానే ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌లోనూ పనిపట్ల శ్రద్ధ కనపరిచేవారు, పని ఎగ్గొట్టి తిరిగేవారు – రెండ రకాలూ ఉంటారు. మా అంచనా డెబ్భై శాతం టీచర్లు శ్రద్ధగానే డ్యూటీలు చేస్తున్నారు. ఎగ్గొట్టి తిరిగేవాళ్లు తక్కినవారు. ఐతే ఎగ్గొట్టి తిరిగేవారే బతకనేర్చినవారు అన్నట్టు, వాళ్లే తెలివైన వాళ్లు అన్నట్టు చలామణి అవుతోంది. బడికి పోని టీచర్లని, పాఠాలు చెప్పని వాళ్లని అడిగేవాళ్లేరి? శ్రద్ధగా పాఠాలు చెప్తూ ఆదర్శంగా ఉన్నవాళ్లని గుర్తించే వాళ్లేరి? ఫలితాలు రావాలంటే సరైన చెకప్ ఉండాలి. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో అది ఎక్కడుంది చెప్పండి!" అని నేను వాదించాను.

"అందుకే గదా స్కూల్ మేనేజిమెంట్ కమిటీలు వేశాం" అన్నాడాయన. "ఆ విధానం ఫలితాలనిచ్చిందా? ఆ కమిటీలు పని చేస్తున్నాయా? వాటిమీద చెకప్ ఉందా? ఇన్నాళ్ల అనుభవం తర్వాత స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు సరైన పరిష్కారం కాదని మీకు తోచడం లేదా? మీ రివ్యూలలో ఏం నిర్ధారణ కొచ్చారు?" అనడిగాను.

"అదిగో! అటు తిరిగి, ఇటు తిరిగి మళ్లీ మామీదే పడ్డారు. ఎన్నెన్ని రివ్యూలు చేస్తాంసార్! అందుకే సిఎం గారు ఈ టీచర్లకి ఇంతింతేసి జీతాలిచ్చేకన్న ఆ బడ్జెట్ ప్రైవేట్ స్కూళ్లకి బదలాయిస్తే వాళ్లే చక్కగా చదువు చెప్తారు; మనకి తలనెప్పి ఉండదు అని అన్నారు. అదే పరిష్కారం ఏమో!" అన్నాడు కలెక్టరు గారు.

"పోనీ! ప్రైవేట్ విద్యనైనా రివ్యూచేశారా! ఆ స్కూళ్లలోనైనా నాణ్యత గలిగిన చదువు పిల్లలకి అందుతోందా?" అనడిగేను. "బాగుండబట్టే కదా పేరెంట్స్ ప్రైవేట్ స్కూళ్లని ప్రిఫర్ చేస్తున్నారు?" అని ఎదురు ప్రశ్నించేడాయన. "బాగుందని పేరెంట్స్ అనుకుంటున్నారు" అన్నాడు. "అది వాస్తవం. కాని నిజంగా బాగుందా? లేదా! అన్నది ప్రభుత్వం పరిశీలించిందా? ప్రైవేట్ విద్యాసంస్థల ప్రచారపోరు ప్రభావం వల్లనో, ఇంగ్లీషు మీడియం మీద మోజువల్లనో, సరైన సమాచారం కొరవడినందునో పేరెంట్స్ అలా ప్రవర్తిస్తూ ఉండొచ్చు. కాని ప్రభుత్వం తనకంటూ ఒక పరిశీలనచేసి నిర్ధారణకు రావాలి కదా! ఒకవేళ అందుకుగల కారణాలు ఏమిటో గుర్తించాలికదా!" అన్నాను నేను.

"ఇదంతా ఎందుకండీ! మీ గవర్నమెంట్ టీచర్లే వాళ్ల పిల్లల్ని ప్రైవేట్ స్కూళ్లల్లో చేర్చుతున్నారు కదా! ఇంతకంటే ఏం దాఖలా కావాలి?" అన్నాడు కలెక్టరు గారు.

"వాళ్ళు కూడా పేరెంట్సేనండోయ్! అది మరిచిపోకండి; తక్కిన అందరు పేరెంట్స్‌లాగే వాళ్లూ ఆలోచిస్తున్నారు" అని బదులిచ్చేను. "ఇంతకీ మీరేమంటారు?"అని అడిగారు కలెక్టరుగారు.

**మొదటిది:** ప్రభుత్వ స్కూళ్ళు అన్నీ పనికి మాలినవి; ప్రైవేట్ స్కూళ్లన్నీ మంచివి అన్న అభిప్రాయం తప్పు. మంచిగా నడిచే ప్రభుత్వ స్కూళ్లూ ఉన్నాయి; చెత్తగా ఉన్న ప్రైవేట్ స్కూళ్లూ ఉన్నాయి; పబ్లిక్‌కి ఏ స్కూలు మంచిది? అన్నది మదింపుచేసే శక్తీ లేదు; సమాచారమూ లేదు; అందుచేత ప్రచారం ఎటువైపు జరిగితే అటు మొగ్గు చూపుతున్నారు.

**రెండోది :** ఈ ప్రచారానికి తెరతీసింది కూడా ప్రభుత్వమే. నవోదయ పాఠశాల విధానాన్ని ప్రతిపాదించినప్పుడే కేంద్ర ప్రభుత్వం స్వయంగా ప్రభుత్వ పాఠశాలలను ప్రజలదృష్టిలో దిగజార్చడం మొదలు పెట్టింది. జిల్లా మొత్తం మీద మంచిగా నడిచే ప్రభుత్వ స్కూళ్లు ఒకటోరెండో ఉంటాయన్న వాదన అప్పుడే ప్రజల్లో నాటుకుంది.

**మూడోది :** ప్రైవేట్ స్కూళ్లు ఇంగ్లీషు మీడియంను ఆకాశానికెత్తి ప్రచారం చేసుకున్నారు. ప్రభుత్వ స్కూళ్లకంటే తామే మెరుగు అని చెప్పుకోడానికి అదొక సాధనమైంది వారికి. దానిని నిరోధించి శాస్త్రీయ విద్యాబోధన ఎలా ఉండాలో, ఎప్పటినుంచి ఇంగ్లీషు మీడియం ఉండాలో, మాతృభాష ప్రాధాన్యత ఏమిటో చెప్పి ప్రైవేట్ స్కూళ్లను కట్టడి చేయాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకుండా ఊరుకుంది. తాజాగా తానూ ఇంగ్లీషు మీడియం భజన మొదలు పెట్టింది. దీంతో ఇంగ్లీషు

# నవంబర్ 26న ఛలో పార్లమెంట్

ప్రభుత్వ ఖర్చుతో నడిచే విద్యావ్యవస్థలు ప్రమాదంలో పడిన నేపథ్యంలో అక్టోబర్ 14న ఢిల్లీలో విద్యాపరిరక్షణకై నేషనల్ అసెంబ్లీ జరిగింది. డిసెంబర్‌లో నైరోబీలో జరిగే GATS ఒప్పందంలో భారత్ చేరవద్దంటూ తీర్మానం చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో నవంబర్ 26న "ఛలో పార్లమెంట్"కు సదస్సు పిలుపునిచ్చింది.

అధికారంలోకి వస్తున్న ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం లేదు. విద్యాహక్కును అమలుపర్చడంలేదు. అంతేకాకుండా ప్రజావ్యతిరేక విధానాలతో విద్యావ్యాపారం ప్రోత్సహిస్తూ ప్రైవేట్ వ్యక్తులకు, అంతర్జాతీయ వాణిజ్య శక్తులకు (GATS) అప్పజెప్ప బోతున్నాయి.

12వ పంచవర్ష ప్రణాళికలో విద్యా కేటాయింపులు ఒక్కసారిగా తగ్గించేశారు. పేద మధ్యతరగతి వర్గాల్లో విద్య డిమాండ్ పెరిగినా నిధులులేక స్కూళ్ళు, కాలేజీలు, పాలిటెక్నిక్‌లు, యూనివర్శిటీలు కనీస వసతుల లేమితో చతికిలబడ్డాయి. కేటాయింపులు తగ్గడంతో వీటిలో ఉపాధ్యాయ నియామకాలు ఆపేశారు. కాంట్రాక్టు టీచర్లతో నింపేశారు.

కేంద్ర మానవ వనరులశాఖ జాతీయ విద్య చట్ట రూపకల్పనలో వ్యాపారసంస్థల, టెక్నోక్రాట్‌లను సలహా మండలిలో పెట్టుకొంది. ఇది ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యానికి, విదేశీ పెట్టుబడులు విద్యలోకి రావడానికి దారితీస్తుంది. శాస్త్రీయ అవగాహనకు చోటులేని విద్యావ్యవస్థ రూపు తిన్నగా దిద్దుకొంటోంది.

ఈ నేపథ్యంలో జరిగిన నేషనల్ అసెంబ్లీ ఒక జాతీయ ఉద్యమానికి నాందీ పలికింది. ఎస్‌పి శుక్లా (ప్లానింగ్ కమీషన్, మాజీ సభ్యులు, GATS మాజీ అంబాసిడర్), పిఎం భార్గవ (సిసిఎంబి డైరెక్టరు), నిరుపమసేన్ (ఐక్యరాజ్య సమితి మాజీ అంబాసిడర్), జి.హరగోపాల్ (రాజకీయ శాస్త్రవేత్త) తదితర ప్రముఖులు, AIFUCTO, FEDCUTA, STFI, BGUS, SFI, KYS లాంటి విద్యార్ధి సంఘాలు పాల్గొన్నాయి. పెద్దఎత్తున నిరసన తెలపడానికి సమాయత్తమైనాయి.

**నవంబర్ 26న ఢిల్లీలో జరిగే భారీ ర్యాలీకు ఏపియుటియఫ్ నుండి ఎక్కువ సంఖ్యలో హాజరుకావాలి. జిల్లాకు 10మంది వంతున కదలాలి. ఇప్పటినుండే ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవాలి.**

# ఎస్ఎస్‌సి - 2016 మోడల్ టెస్ట్ పేపర్లు

యుటియఫ్ అకడమిక్ విభాగం ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రూపొందించబడిన 10వ తరగతి మోడల్ టెస్ట్ పేపర్లు (తెలుగు & ఇంగ్లీష్ మీడియం) నిత్యనూతనంగా రూపొందుతూ గత రెండు దశాబ్దాలుగా విజయవంతంగా ప్రచురించబడుతున్నాయి. విద్యార్ధుల, ఉపాధ్యాయుల ఆదరాభిమానాలు విశేషంగా చూరగొంటున్నాయి. అన్ని సబ్జెక్టులకు మూడు ప్రశ్నా పత్రాలు మరియు జవాబులతోపాటు అదనపు సమాచారం పొందుపరచబడుతున్నవి. మార్చి 2016 టెస్ట్ పేపర్లు నవంబర్ చివరి వారానికి అందుబాటులో ఉంటాయి. కావలసిన వారు స్థానిక యుటియఫ్ కార్యాలయాలు లేదా కార్యకర్తల ద్వారా పొందవచ్చు.

**ఐక్యఉపాధ్యాయ ప్రచురణలు** **చెన్నుపాటిభవన్,పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ-02**

## కలెక్టరు గారితో కబుర్లు

మీడియంలోనే తమ పిల్లల్ని చదివించాలన్న నిర్ధారణకి పేరెంట్సు వచ్చేశారు. ప్రైవేట్ స్కూళ్లవైపు పరుగుతీశారు.

**నాలుగోది :** మంచి విద్య నేర్పితే, నేర్చుకుంటే వస్తుంది అన్న సూత్రం ఎగిరిపోయింది. కొనుక్కుంటే మంచి చదువు వస్తుంది అన్న తప్పుడు భావన ప్రచారంలో ఉంది. కొనుక్కొంటే మంచి చదువు వస్తుందన్నదీ వాస్తవమైతే పాతికేళ్ల ప్రైవేట్ విద్య పెత్తనం తర్వాత చదువులో నాణ్యత లోపిస్తోందని, సమర్థులు దొరకడం లేదని విమర్శ లెందుకొస్తున్నాయి? ఎల్‌కెజి నుండి ఇంగ్లీషు మీడియంలో చదివిన వాడు కమ్యూనికేషన్ స్కిల్స్ కోర్సులలో ఎందుకు చేరుతున్నాడు?

**అయిదోది :** స్కూల్‌కి ఉండే పబ్లిసిటీ వాల్యూబట్టి పిల్లల్ని చేర్పిస్తున్నారే తప్ప; ఆ స్కూల్లో టీచర్లు ఎవరు? వారి అర్హతలేమిటి? వారి అనుభవం ఏమిటి? అన్నది పేరెంట్స్ చూడటం లేదు. కార్పొరేట్ స్కూళ్లలో ఇంటర్మీడియేట్ చేరిన పిల్లల్లో సగంమంది మొదటి సంవత్సరం తర్వాత డ్రాపౌట్స్ అయిపోతున్నారని ఎందరికి తెలుసు?"

ఇలా నా వాదన ఆపకుండా వెళ్లిపోతోంది. కలెక్టరుగారు బ్రేక్ వేశారు. "మీరు చెప్పేవి పరిశీలించాల్సినవేనండీ! ఐతే మంచి అర్హతలున్న టీచర్లు మంచి జీతాలకోసం గవర్నమెంట్ సర్వీసులో చేరిపోతున్నారు. ఆ స్కూళ్లలో చదువు బాగులేదన్న ఇమేజిని మాత్రం మార్చలేకపోతున్నారు. వాళ్లతో పోల్చితే పెద్దగా అర్హతలుగాని, సామర్థ్యంగాని లేని టీచర్లు ప్రైవేట్ రంగంలో మిగిలిపోతున్నారు. వాళ్ల జీతాలూ అంతంతమాత్రమే. మంచిగా నడిచే ప్రైవేట్ స్కూళ్లు మాత్రం చాలా కొద్ది సంఖ్యలోనే ఉన్నాయి. మొత్తం మీద మన విద్య నాణ్యత మాత్రం దెబ్బతినిపోతోంది. దీనికేం చేయాలో ఆలోచించండి! మీ టీచర్లు పూనుకొంటే తప్ప దీనికో పరిష్కారం దొరికేటట్టు లేదు మరి!" అని శెలవు పుచ్చుకున్నారు కలెక్టరుగారు.

చివర్లో ఆయన చెప్పింది మాత్రం నిజం అని నాకనిపించింది. మరి మీరేమంటారు?

# మాతృభాషలో విద్య నేర్చితేనే అభివృద్ధి



ఒక జాతి, ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి మాతృభాష చాలా కీలకము. ముఖ్యంగా మన ఆంధ్రప్రదేశ్‌లాంటి వివిధ కులాలు, ఆర్థిక తారతమ్యాలు, ఎక్కువమంది నిరక్షరాస్యులు, ఎక్కువమంది పేదలు, వివిధ భౌగోళిక పరిస్థితులు గల ప్రాంతాలు ఉచ్ఛదశకు చేరాలంటే మాతృభాష మరీ కీలకము.

నేటి రోజులలో మన ప్రాంతంలో ప్రాథమిక స్థాయిలో విద్యా బోధన మాతృభాష అయిన తెలుగులో జరగాలా లేక ఆంగ్లములో జరగాలా అని చాలా విస్తృత స్థాయిలో చర్చ జరుగుతున్నది. బహుశ ప్రపంచంలో ఏ దేశంలో ఇటువంటి చర్చ జరిగి ఉండదు.

ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్ని సంవత్సరాలుగా ప్రాథమిక స్థాయిలో ఆంగ్ల మాధ్యమంలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతూ తెలుగు మాధ్యమంలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుచున్నది.

విద్యార్థి ముఖ్యంగా ప్రాథమిక, సెకండరీ స్థాయిలలో మాతృభాషలో విద్యాబోధన జరిగినప్పుడు చక్కగా అవగాహన చేసుకోగలడు. తన భావాలను మాతృభాషలో మాత్రమే సరైన రీతిలో వ్యక్తం చేయగలడు. విద్యార్థి చక్కగా అవగాహన చేసుకున్నప్పుడు మాత్రమే ఆ విషయాలను అవసరము వచ్చినప్పుడు సరైన రీతిలో అన్వయించగలడు. విశ్లేషించ గలడు. పరాయి భాషలో విద్యా బోధన జరిగినప్పుడు విషయం సరిగా అవగాహన అవక, బట్టీ విధానంవైపు మళ్ళే ప్రమాదం ఎక్కువ. ఒక సారి బట్టీ పట్టుట అలవాటయితే అవగాహన సామర్థ్యం క్షీణించే ప్రమాదం ఉంది.

ఎం.ఇమ్మాన్యుల్ కృపావరం
గండేపల్లి, తూ॥గో॥జిల్లా

ఈ విషయాలు బాగా విశ్లేషించి ప్రపంచంలో అన్ని దేశాలు తమ తమ మాతృభాషలోనే సెకండరీ స్థాయి వరకు విద్యాబోధన సాగిస్తున్నవి. అన్ని దేశాల్లోను ప్రభుత్వ రంగంలోనే పాఠశాల విద్య నడుస్తున్నది. ప్రపంచంలో వివిధ దేశాలలో విద్యార్థులు ఏ మాధ్యమంలో విద్య నభ్యసిస్తున్నారో ఒకసారి పరిశీలన చేద్దాము.

ఒక దేశానికి సంబంధించి సామాజికాభివృద్ధి స్థాయిని అంచనా వేయడానికి సామాజిక సూచీలు ఎంతో ఉపయోగపడతాయి.

**మానవా భివృద్ధి నివేదిక - 2014 :** (1) కటిక దారిద్ర్యాన్ని, ఆకలిని నిర్మూలించటం (2) సార్వత్రిక ప్రాథమిక విద్య (3) లింగ సమానత (4) శిశు మరణాల తగ్గింపు (5) బాలింతల ఆరోగ్యం మెరుగుపరుచుట (6) హెచ్ఐవి / ఎయిడ్స్, మలేరియా తదితర వ్యాధుల్ని ధీటుగా ఎదుర్కోవడం (7) పర్యావరణ సుస్థిరతకు పాటు పడుట (8) అభివృద్ధి కోసం ప్రపంచ భాగస్వామ్యాన్ని ఏర్పరచుట అనే అంశాల ఆధారంగా 187 దేశాలకు ర్యాంక్‌లు ఇచ్చింది. మన దేశానికి 135వ ర్యాంక్ వచ్చింది.

మొదటి పది స్థానాల్లో (1) నార్వే (2) ఆస్ట్రేలియా (3) స్విట్జర్లాండ్ (4) నెదర్లాండ్స్ (5) అమెరికా (6) జర్మనీ (7) న్యూజిలాండ్ (8) కెనడా (9) సింగపూర్ (10) డెన్మార్క్. ఈ పది దేశాల్లో సెకండరీ స్థాయి వరకు మాతృభాష ఆంగ్లము కానటువంటి దేశాలైన నార్వేలో నార్వేజియన్ భాషలోను, స్విట్జర్లాండ్‌లో జర్మన్, ఫ్రెంచి, ఇటలీ భాషల్లో, నెదర్లాం డ్స్‌లో డచ్ భాషలోను, జర్మనీలో జర్మన్ భాషలోను, డెన్మార్క్ డేనిష్ భాషలోను విద్యాబోధన జరుగుచున్నది.

ఇంకా అభివృద్ధి చెందిన దేశాలైన ఫ్రాన్స్‌లో ఫ్రెంచి భాషలోను, జపాన్‌లో జపాన్ భాషలోను, చైనాలో మాండేరియన్ భాషలోను, దక్షిణ కొరియాలో కొరియా భాషలోను, ఫిన్లాండ్‌లో ఫిన్నిష్, స్వీడిష్ భాషల లోను, స్వీడన్‌లో స్వీడిష్ భాషలోను, బెల్జియంలో డచ్ మరియు ఫ్రెంచి భాషలలోను, రష్యాలో రష్యా భాషలోను విద్యాబోధన జరుగుచున్నది.

ఇజ్రాయిల్ దేశస్థులు క్రీ.శ. 72లో ప్రపంచమంతా చెదిరిపోయి సుమారుగా 1876 సంవత్సరముల తర్వాత క్రీ.శ. 1948 మరలా ఇజ్రాయిల్ దేశం స్థాపించుకున్నారు. ఇజ్రాయిల్‌లో హీబ్రూ భాషలోనే విద్యాబోధన జరుగుచున్నది.

పైన పేర్కొన్న దేశాలన్నీ విద్య, వైద్య, శాస్త్ర, సాంకేతిక, వ్యవసాయ, అంతరిక్ష, వ్యాపార మరియు క్రీడా రంగాలలో అగ్రగామి దేశాలుగా విరాజిల్లుతున్నాయి. ఈ దేశాలన్నీ ఆంగ్ల మాధ్యమంలో విద్య నేర్పక పోవుట వల్ల ఏ మాత్రము వెనుకబడలేదు.

ఈ దేశాలన్నీ విద్యను ప్రతిష్టాత్మకంగా తీసుకొని వారి జిడిపిలో తగిన మేరకు నిధులు కేటాయించుట వల్ల మాత్రమే ఇంత అభివృద్ధి సాధించారు.

ఇక మన దేశం విషయానికి వస్తే అన్ని రాష్ట్రాలలో కూడా మాతృ భాషలోనే విద్యార్థులు సెకండరీ స్థాయి వరకు విద్యను అభ్యసిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తప్ప.

ముఖ్యంగా కేరళలో మళయాళం, తమిళనాడులో తమిళ మాధ్యమంలోనే సెకండరీ స్థాయి వరకు బోధన జరుగుచున్నది. ఈ రెండు రాష్ట్రాలలో సెకండరీ స్థాయి వరకూ విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాల్లోనే చదువుచున్నారు. ఈ రాష్ట్రాలలో ప్రైవేట్ పాఠశాలలు బహుస్వల్పం. కాని ఈ రెండు రాష్ట్రాలు భారతదేశంలో అన్ని రంగాల లో చాలా ముందంజలో ఉన్నాయి.

ఐక్యరాజ్యసమితి వేగంగా అంతరించిపోతున్న సుమారు 200 భాషలు గుర్తించింది. అందులో తెలుగు ఉండుట బాధాకరము.

కాబట్టి తల్లిదండ్రుల ఆలోచన విధానము మారాలి. ప్రతీ తల్లీ, తండ్రి తమ బిడ్డలు ఇంజనీరు, డాక్టరు అవ్వాలని కోరుకుంటున్నారు. ఇది చాలా దురదృష్టకరము. పిల్లలను తమకిష్టమైన రంగాన్ని ఎంచు కోనివ్వకపోవుట వలన పిల్లలపై వత్తిడి పెరిగిపోయి కొందరు ఆత్మ హత్యలు చేసుకొంటున్నారు. తెలుగు మాధ్యమ విషయంలో ప్రభుత్వం, ప్రజలు కూడా సరైన రీతిలో ఆలోచించకపోతే త్వరలోనే తెలుగు భాష కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. మాతృభాషను బాగా నేర్చుకున్న వారే మిగిలిన భాషలు కూడా సులువుగా నేర్చుకోగలరు. ఈ విషయాలన్నీ పరిగణలోనికి తీసుకొని తిరిగి తెలుగు మాధ్యమంలో చదివే విద్యార్థుల సంఖ్య ఆంధ్రప్రదేశ్‌లో పెరగగలదని ఆశిద్దాం...

# ప్రభుత్వ టీచర్లు కన్ను తెరిస్తే...

మన టీచర్లు అనుకోవాలేగాని ఏదైనా సాధించగలరు. విప్లవాలు కూడా సృష్టించగలరు. ఆంధ్ర రాష్ట్రంలో అక్షరాస్యతా ఉద్యమం సారా ఉద్యమం, పొదుపు లక్ష్మి వంటి ఉద్యమాలకు ఊపిరి పోసిందీ, వాటిని మహోద్యమాలుగా మలిచిందీ టీచర్లే.

ఒక పట్టుపట్టాలేగాని కాన్వెంట్లనూ కార్పొరేట్ స్కూళ్ళనూ ఖాళీ చేయించగల సత్తా మన టీచర్లకు ఉంది. అలా పట్టుపట్టి చరిత్ర తిరగ రాసిన ప్రభుత్వ స్కూళ్ళు ఎన్నో ఉన్నాయి. అలాంటి స్కూళ్ళను "విద్యావికాస వేదిక" వెలుగులోకి తెచ్చే కార్యక్రమం చేపట్టింది. ఒక్కో స్కూల్‌ది ఒక్కో చరిత్ర. ఒక్కో టీచర్‌ది ఒక్కో శైలి. ఆ స్కూల్ మారుమూల పల్లెలో ఉన్నా, మహానగరానికి మధ్యలో ఉన్నా ఒక్కటే. టీచర్లు కన్ను తెరిస్తే చాలు, విజయం సాధించి చూపిస్తారు.

ఇక్కడ తెలియజేస్తున్న విషయాలు విద్యావికాస వేదిక ప్రతినిధులు స్వయంగా వెళ్ళి చూసి పరిశీలించినవి. ఇందు ఎలాంటి అతిశయోక్తులు లేవు. ఎవరైనా వెళ్ళిచూసి రావచ్చు.

### ప్రగతికి బాట పెనుమాక

పెనుమాక గ్రామం. నవ్యాంధ్ర రాజధాని అమరావతిలోని తాడేపల్లి మండలంలో ఉంది. ఇది క్రిష్ణానది ఒడ్డున "సీడ్ కేపిటల్" నిర్మాణంలోకి రాబోతున్న గ్రామం. మూడు మండల పరిషత్ పాఠశాలలు, ఒక మిషనరీ స్కూల్, ఒక ఉర్దూ స్కూల్, జిల్లా పరిషత్ హైస్కూల్, ఒక గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఉన్న పెద్ద గ్రామం. ఒక కాన్వెంట్ తెరిచారు. మరో కార్పొరేట్ స్కూల్ బ్రాంచి ఓపనయింది.

కొంతకాలంగా గవర్నమెంట్ పాఠశాలలు ఖాళీ అవుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఒక ప్రాథమిక పాఠశాల (హెచ్ఇ)లో అడుగు పెట్టాడు కె.వి.ఆర్. మాష్టారు (కె.వెంకటేశ్వర రావు). ఒక్కసారి పాఠశాలను పరిశీలించి చూశారు. బడి చుట్టూ పెద్ద పెద్ద గోతులు. చుట్టూ ప్రహరీ గోడలేదు. బడి చుట్టూ వందలాది ఇళ్లు. ఇళ్ల నిండా బడిఈడు పిల్లలు. అంతా కాన్వెంట్లకు వెళ్తున్నారు. "ఆ కాన్వెంట్లు పొడుస్తున్న దేమిటి? తాము చేయలేనిది ఏమిటి? ప్రభుత్వ బడి అంటే ఇంత అలుసా?" కడుపు మండిపోయింది. ఆ తర్వాత ఏం జరిగిందో మాష్టారి మాటల్లోనే విందాం...





"2005లో ఈ స్కూల్‌కు వచ్చాను. నేను, మణిమేఖలా దేవి, కృష్ణకుమారి ముగ్గురం టీచర్లం కలిసి మాట్లాడుకున్నాం. ఊళ్లో ముఖ్యులతో బడి అభివృద్ధి గురించి మాట్లాడాం. మా ఆవేదన, పట్టుదల జూసి గ్రామస్థుల ముందుకు వచ్చారు. 7 లక్షలపైగా సేకరించి గ్రౌండ్ గోతులు పూడ్చి, కాంపౌండ్ వాల్ నిర్మించుకొన్నాం. గేటు ఏర్పాటు చేసుకొన్నాం. కళావేదిక నిర్మించుకున్నాం. వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసుకొన్నాం. ఆట వస్తువులు, డెస్కులు, కుర్చీలు, బీరువాలు, మైకులు వంటి వస్తువులు సమకూర్చుకొన్నాం. దాతల సహకారంతో పిల్లలకు యూనిఫాం, టైబెల్ట్, షూ అలవాటు చేశాం.

1 నుండి 5 వరకు ఇంగ్లీషు మీడియంతోపాటు 3 నుండి హిందీ కూడా బోధించడం మొదలుపెట్టాం. కాన్వెంట్లు, కార్పొరేట్ స్కూళ్లకు ఉన్న హంగులన్నీ సమకూర్చుకున్నాం. ప్రతి శనివారం పిల్లలచేత మాస్ డ్రిల్ చేయిస్తూ గ్రామస్థులకు, ముఖ్యంగా తల్లిదండ్రులకు నమ్మకం కల్గించాం.

పాఠశాలలో ఉండే సౌకర్యాలు, అవకాశాలను వివరిస్తూ పాంప్లేట్స్ వేసి వేసవి సెలవుల్లో ఇంటింటికి తిరిగి పంచేవాళ్లం. మైకు ప్రచారం కూడా చేయించాం. ప్రతి సంవత్సరం వార్షికోత్సవం జరపసాగాం. వార్షికోత్సవానికి హాజరైన తల్లిదండ్రులు, గ్రామపెద్దలు పాఠశాల అభివృద్ధికి వేలాది రూపాయలు విరాళాలు ప్రకటించే సంప్రదాయం మొదలయింది. రెండుమూడు సంవత్సరాలలో 70మంది ఉన్న పిల్లలు 240మంది అయ్యారు. ముగ్గురం ఎనిమిదిమంది టీచర్లం అయ్యాం. వచ్చిన ప్రతి టీచరు మా బృందంలో కలిసిపోయి పాఠశాల అభివృద్ధికి ఎంతోగానో కృషి చేస్తున్నారు. మా పాఠశాల అభివృద్ధికి శ్రీరామ కృష్ణారెడ్డి (ఆర్కే) లక్షలాది రూపాయలు ఖర్చు చేశారు. గ్రామ సర్పంచ్ శ్రీ కళ్లం పానకాలరెడ్డి గారు కూడా పాఠశాల అభివృద్ధికి ఎంతోగానో కృషి చేశారు.

ఊరి పిల్లలంతా కలిసి ఒకే చోట చదువుకొనే రోజులురావాలి. కామన్ స్కూల్ సిస్టమే భారతదేశ సమైఖ్యతకు దేశాభివృద్ధికి దోహద పడుతుందని నమ్ముతున్నాము"అంటూ కెవిఆర్ మాష్టారు వివరించారు.

ఒక పాఠశాల పై హంగులతో ఎంతో కాలం నిలబడదు కదా! నాణ్యమైన విద్య కూడా పిల్లలకు అందించాలి. పాఠశాల సందర్శనకు వెళ్ళిన మేము (సి.వి. కృష్ణయ్య, పి.బాబురెడ్డి) విద్యార్థులను పరీక్షించి చూశాము. పిల్లల విద్యాస్థాయి బాగుంది. వెనుక బడిన పిల్లలు చాలా తక్కువ శాతమందే ఉన్నారు.

తల్లిదండ్రులను, ఊరి పెద్దలను విచారించాం. టీచర్లకు శ్రద్ధాశక్తులు ఉండబట్టే తాము సహకరించినట్లు తెలియజేశారు. ఈ స్కూల్ నుండి వెళ్ళిన పిల్లలు పై చదువుల్లో బాగా రాణిస్తున్నట్లు తెలియజేశారు. కెవిఆర్ మాష్టారి పిల్లలు గూడా ప్రభుత్వ స్కూల్లోనే చదివి మంచి స్థితిలో ఉన్నట్లు తెలిపారు. **ప్రజలు అన్నీ జాగ్రత్తగా గమనిస్తుంటారు. ప్రభుత్వ పాఠశాల మీద, టీచర్ల మీద నమ్మకం కుదిరితే ప్రైవేట్ స్కూళ్లకు ఎందుకు పంపుతారు. డబ్బు వృధాగా ఎందుకు పోగొట్టుకుంటారు. అందుకే ఆ ఊళ్లో ఉన్న రెండు కాన్వెంట్లూ మూతపడ్డాయి.**

# పరీక్షా విధానంలో సంస్కరణలు

**జిఓ 82**



**NCF-2005, RTE-2009, APSCF-2011**ల ప్రకారం పరీక్షా విధానంలో మార్పులు తీసుకురాబడినవి. 6 నుండి 8 తరగతులకు నిరంతర సమగ్ర మూల్యాంకనా విధానం (సిసిఇ) అమలు చేయ బడుతున్నది. 2014-15 సం॥ నుండి 9,10 తరగతులలో సిసిఇ అమలు చేయుటకు జిఓ 17ను ప్రభుత్వం జారీ చేసింది. కానీ వివిధ కారణాల నేపథ్యంలో దాని అమలును నిలిపివేసింది. జిఓ 17లోని అంశాలు మరియు ఇతర అంశాలను పరిశీలించి పరీక్షా విధానంలో నిర్దిష్ట మార్పులను సూచిం చేందుకు ముగ్గురు సభ్యులతో నిపుణుల కమిటీని ప్రభుత్వం నియమిం చింది. ఇందులో ఆర్ఎంఎస్ఏ డైరెక్టర్, ఎస్సిఇఆర్టి డైరెక్టర్ మరియు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్లను నియమించింది. వీరి సూచనల ఆధారంగా ప్రస్తుతం పరీక్షా విధానంలో సంస్కరణలతో జిఓ 82ను విడుదల చేసింది.



**ఎస్. నాగమల్లికార్జున**
ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా

**ఇందులోని ముఖ్యాంశాలు :**

1. 2015-16 విద్యా సంవత్సరం నుండి 6 నుండి 9 తరగతుల వరకు సిసిఇ (అంతర్గత మరియు బహిర్గత రూపాలలో) అమలు చేయబడుతుంది.
2. 2016-17 సం॥ నుంచి 10వ తరగతిలో సిసిఇ అమలు చేయబడుతుంది.
3. 2015 మార్చిలో జరిగిన మాదిరిగానే 2016 మార్చిలో ఎస్ఎస్‌సి పరీక్షలు జరుగుతాయి. అనగా ఈ విద్యా సం॥లో 10వ తరగతి పరీక్షా విధానంలో మార్పులేదు.

**పేపర్లు-మార్కులు:**

6,7,8 తరగతులకు ఇప్పుడున్నట్లుగానే పరీక్ష పేపర్లుంటాయి. కాని 80 మార్కులకే ఉంటాయి. 9,10 తరగతులకు మొత్తం 11 పేపర్లు ఉంటాయి. హిందీ తప్ప మిగిలిన సబ్జెక్టులకు రెండేసి పేపర్లు, ఒక్కొక్క పేపరు 40 మార్కులకు ఉంటుంది. హిందీ 80 మార్కులకు ఉంటుంది. మిగిలిన 20 మార్కులు అంతర్గత మూల్యాంకనం అనగా 4 Formative Assessments (FA) మరియు 2 Summative Assessments(SA) లో వచ్చిన మార్కులను లెక్కించ బడుతుంది. కేవలం విద్యార్థి చివరి పరీక్షలలో చూపే ప్రతిభ కాకుండా పాఠశాలలో మొదటి నుండి వివిధ అంశాలలో చూపే ప్రతిభ ఆధారం గా 20% మార్కులను పొందుతాడు.

అన్ని పేపర్లకూ పరీక్షా సమయం 2 గం॥ 30 నిమిషాలు మరియు ప్రశ్నాపత్రం చదువుటకు 15 నిమిషాలు మొత్తంగా 2 గం॥ 45 నిమిషాలు ఇవ్వబడుతుంది.

9వ తరగతిలో ఈ సంవత్సరం నుండే ఈ మార్పులు అమలు అవుతాయి. ఎస్ఏలలో 11 పేపర్ల విధానం అమలవుతుంది.

**సహపాఠ్యాంశాలు – మూల్యాంకనం :**

విద్యార్థి సహ పాఠ్యాంశాలలో చూపే ప్రతిభ ఆధారంగా ఉపాధ్యా యుడు సంవత్సరంలో మూడు పర్యాయాలు మార్కులు నమోదు చేసి గ్రేడింగ్ ఇవ్వవలసి ఉంటుంది. చర్చలలో పాల్గొనుట, నమూనాలు తయారుచేయుట, ఫీల్డ్‌వర్క్, చెట్లు నాటుట-సంరక్షణ, ఎల్ఏ మీటింగ్స్‌లో పాల్గొనుట, ఆటలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనుట, ECO క్లబ్, NGC తదితర వాటిలో పాల్గొనుట మొదలైన అంశాలను ఉపాధ్యాయుడు పరిశీలించి ఈ అంశాలకు గ్రేడింగ్ ఇవ్వవలసి ఉంటుంది.

ప్రధానోపాధ్యాయులు సహ పాఠ్య కార్యక్రమాల నిర్వహణ, మూల్యాంకనమును ఉపాధ్యాయులకు క్రింది విధంగా కేటాయించాలి.

1) విలువల విద్య జీవన నైపుణ్యాలు - భాషా ఉపాధ్యాయులు.

2) కళ, సాంస్కృతిక విద్య - సైన్సు ఉపాధ్యాయులు

3) పని, కంప్యూటర్ విద్య - గణిత ఉపాధ్యాయులు

4) ఆరోగ్య, వ్యాయామ విద్య - పిఇటి / సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు

**పాఠ్యాంశాల మూల్యాంకనం :**

**1) నిర్మాణాత్మక మూల్యాంకనం (Formative Assessment):**

ఈ మూల్యాంకనం ఇప్పటికే అమలు చేస్తున్న మాదిరిగా 6,8 తరగతులలో సంవత్సరంలో 4సార్లు చేయాలి. ఎఫ్ఏలలో 50మార్కు లకు గాను 18 మార్కులు పాస్‌మార్క్‌గా పరిగణించబడుతుంది. ప్రస్తుతం ఉన్న గ్రేడింగ్ కూడా మారుతుంది. భౌతిక శాస్త్రం, జీవ శాస్త్రాలలో విడి విడిగా ఎఫ్ఏ నిర్వహించినా రెండింటినీ కలిపి 50 మార్కులకు తగ్గించి సైన్సు సబ్జెక్టు కింద నమోదు చేయాలి.

**2) సంగ్రహణాత్మక మూల్యాంకనం (Summative Assessment):**

6-10 తరగతులకు 3 ఎస్ఏలు నిర్వహించ బడతాయి. 10వ తరగతికి 3వ ఎస్ఏకు బదులుగా పబ్లిక్ పరీక్ష నిర్వహించబడుతుంది.

- ఎస్ఏ-1,2 ప్రశ్నా పత్రాలను DCEB తయారు చేయించాలి.
- 6,7,8 తరగతులకు ఎస్ఏ 80 మార్కులకు, 9,10 తరగతులకు ఒక్కొక్క పేపరు 40 మార్కులకు, హిందీ మాత్రం 80 మార్కులకు ఇవ్వబడుతుంది.

- ఎస్ఏ-3 ప్రశ్నా పత్రాలను (6 నుండి 9 తరగతులకు) SCERT రూపకల్పన చేసి DEOలకు మెయిల్ చేస్తుంది.
- ఎస్ఏ-3లో 20 మార్కులను 4 ఎఫ్ఏలు, 2 ఎస్ఏలలో వచ్చిన మార్కుల నుండి తీసుకోవాలి.

అనగా 4 ఎఫ్ఏల మొత్తం = 200

2 ఎస్ఏల మొత్తం (80+80) = 160

360

**ఉదా :** ఒక విద్యార్థికి ఒక సబ్జెక్టులలో అంతర్గత పరీక్షలో (ఎఫ్ఏ, ఎస్ఏ)లలో 360కి గాను 200 మార్కులు వచ్చినట్లైతే ఈ క్రింది విధంగా లెక్కించాలి.

$$\frac{200}{360} \times 20 = 11.11 = 11$$

**పాస్ :** అన్ని సబ్జెక్టులనందు 35% రావాలి. అనగా 80 మార్కులకు 28 (కానీ జిఓ నందు 27 అని ఇచ్చారు) ఎస్ఏ-3లో తప్పకుండా రావాలి. మిగిలిన 7(8) మార్కులు అంతర్గత మూల్యాంకనం నుండి రావాలి.

- అంతర్గత మూల్యాంకనం నందు పాస్ మార్క్ లేదు. కానీ ఎస్ఏ-3 మరియు అంతర్గత మార్కులు కలిపితే 35 మార్కులు తప్పకుండా రావాలి.
- అన్ని సబ్జెక్టులు అనగా హిందీలో కూడా 35% మార్కులు రావాలి.

**గ్రేడింగ్ :** 6-10 తరగతులకు ఒకేరకమైన గ్రేడింగ్ విధానం.

- అన్ని సబ్జెక్టులకు వచ్చిన పాయింట్ల సగటును లెక్కించి Cumulative Grade point average (CGPA) ఇవ్వబడుతుంది.

| గ్రేడ్ | మార్కులు | పాయింట్లు |
|---|---|---|
| A1 | 91-100 | 10 |
| A2 | 81-90 | 9 |
| B1 | 71-80 | 8 |
| B2 | 61-70 | 7 |
| C1 | 51-60 | 6 |
| C2 | 41-50 | 5 |
| D1 | 35-40 | 4 |
| D2 | 0-34 | 3 |

**ప్రశ్నపత్రాల స్వరూప స్వభావం :**

- ప్రశ్నలు విద్యార్థుల ఆలోచనా, విశ్లేషణా శక్తిని పరిక్షించే విధంగా ఉంటాయి.
- ఎటువంటి గైడ్లుగాని, స్టడీ మెటీరియల్ గానీ ఉపయోగించరాదు.
- పబ్లిక్ పరీక్షలలో ఒకసారి వచ్చిన ప్రశ్నలు మరలా ఇవ్వరాదు.
- పుస్తకాలలో పాఠ్యాంశం చివర ఇచ్చిన ప్రశ్నలను యధాతథంగా ఇవ్వరాదు.
- సబ్జెక్టుల వారీగా విద్యా ప్రమాణాల భారత్వం ఆధారంగా ప్రశ్నలు ఉండాలి.
- భాషాంశాల్లో Reading Comprehension, Writing, Creative expression, Vocabulary, Grammer ఉంటాయి.
- భాషేతర అంశాల్లో Easy, short, very short, objective ప్రశ్నలు ఉంటాయి.



- వ్యాసరూప ప్రశ్నలలో మాత్రమే Internal Choice ఉంటుంది.

**Recording and Monitoring :**

- మాదిరి రికార్డులను ఎస్‌సిఇఆర్‌టి తయారుచేసి ఎస్ఎస్ఏ, ఆర్ఎంఎస్ఏ ద్వారా అన్ని పాఠశాలలకు పంపబడతాయి.
- Online Monitoring కొరకు ఎస్‌సిఇఆర్‌టి సాఫ్ట్‌వేర్‌ను తయారు చేస్తుంది.
- 2015-16 సంవత్సరం నుండి 9వ తరగతి అంతర్గత మార్కులు మరియు సహ పాఠ్యాంశాల మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేయవలసి ఉంటుంది.

**సమర్థవంతంగా అమలుకు సూచనలు :**

- అందరు సబ్జెక్టు టీచర్లకు ఒకరోజు శిక్షణ ద్వారా మూల్యాంకనా విధానాలపై అవగాహన కల్పించాలి. (పర్యవేక్షణాధికారులకు కూడా)
- మోడల్ పేపర్లు, రికార్డుల నమూనాలు తక్షణమే అన్ని పాఠశాలలకు చేర్చాలి.
- సహ పాఠ్యాంశాలకు సంబంధించిన హ్యాండ్‌బుక్స్‌ను (ఇప్పటికే సబ్జెక్టు హ్యాండ్ బుక్స్ ఇచ్చిఉన్నారు.) పాఠశాలలకు అందేలా చూడాలి.
- పాఠశాలలో కంప్యూటర్ టీచర్లను నియమించాలి.
- జిఓ 82లో పాస్ శాతాన్ని 35%గా పేర్కొన్నారు. కానీ మార్కులు 80కి 27గా పేర్కొన్నారు. కాని 80కి 35% అంటే 28 మార్కులు. ఇటువంటి అసంబద్ధతలు మరలా మరలా రాకుండా నివారించాలి.
- జిఓలో 0-34 మార్కులకు డి2 గ్రేడ్‌గాను 3 పాయింట్లు కేటాయించారు. ఫెయిల్ విషయంలో స్పష్టతనివ్వాలి.
- ప్రభుత్వ పాఠశాలలతోపాటు ప్రైవేట్ పాఠశాలలు కూడా తప్పని సరిగా ఖచ్చితత్వంతో మూల్యాంకనా విధానాలు పాటించేటట్లు పర్యవేక్షణాధికారులు చూడాలి.



# మార్గదర్శి

ఉరిటి శశిభూషణరావు
బొబ్బిలి, విజయనగరం

కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసము ఉంటే ఎంత గొప్ప పనినైనను సాధించవచ్చు అనడానికి ఓ చిన్న ఉదాహరణగా ఈ మార్గదర్శి అనే కథను వ్రాయడం జరిగింది.

బాల్యంలోనే నైతిక విలువలను విద్యాభ్యాసంలోనే విద్యార్థులకు బోధించవలసిన అవసరం ఉంది.

ఇద్దరూ కూలీ, నాలీ జీవుల పిల్లలే. చిన్నప్పటి నుండి స్నేహితులు, కలిసిమెలిసి తిరుగుతూ ఒకరి పుస్తకాలు ఒకరు తీసుకుంటూ, ఇచ్చిపుచ్చుకుంటూ చదువుకున్నారు.

క్రమశిక్షణ కూడా వారిద్దరి జీవితానికి బంగారుబాట వేసింది. సర్కారీ బడులలో చదువుకున్నారు.

చదువులబండి అనే ప్రయాణం చక్కగానే సాగింది. ఇంటర్‌లో ప్రతిభ ఆధారంగా మెడికల్ సీట్లు రంగరాయ మెడికల్ కాలేజీలో సీట్లు వచ్చాయి.

॥వైద్యోనారాయణోహరి అన్నట్లు॥

డా॥ శ్రీలత గైనకాలజిస్ట్ అయితే, డా॥ రమేష్ సివిల్ సర్జన్‌గా చదువుపూర్తి అయ్యింది.

వైద్యవిద్య పూర్తికాగానే గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉద్యోగాలు వచ్చాయి. సంపాదన అంతంత మాత్రమే.

డాక్టర్స్ ఇద్దరూ ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. గవర్నమెంట్ ఉద్యోగానికి (సర్కారీ కొలువుకు) సెలవు పెట్టేశారు.

పట్నం నడిబొడ్డున ఓ క్లినిక్ ఏర్పాటు చేసుకున్నారు.

డాక్టర్స్ రమేష్, శ్రీలత కష్టేఫలి అన్నట్లు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, సాయంకాలం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పేషెంట్స్‌ను ఓపికగా చూస్తూ మంచి డాక్టర్స్‌గా ఖ్యాతిని గడించారు.

పట్నంలో నరపీసు డాక్టర్స్‌గా ప్రజలు చెవులు కొరుక్కుంటారు.

డాక్టర్ దంపతులకు ఇద్దరు పిల్లలు పుట్టారు. పిల్లలు ఇద్దరిలో ఒకరు హర్షవర్ధన్, ఒకరు హరిప్రియ.

డాక్టర్స్ ఇద్దరూ మాస్టర్స్ డిగ్రీకి ప్రిపేరు అయ్యారు.

ఇద్దరికీ మాస్టర్ డిగ్రీలో సీట్స్ వచ్చాయి.

డాక్టర్స్ ఇద్దరికీ తెలుగుభాష అన్నా, సంస్కృత భాష అన్నా అభిరుచే. తెలుగు, సంస్కృత కావ్యాలలో ఉన్న అంశాలు తెలుసుకోవడానికి ఆసక్తి చూపేవారు.

డాక్టర్స్ ఇద్దరూ పట్టణంలో పేరుపొందిన సంస్కృత ఉపాధ్యాయుడు అయిన జగదీష్ పట్నాయిక్‌ని తమ పిల్లలకి ట్యూటర్‌గా నియమించారు.

జగదీష్ పట్నాయక్ సంస్కృత భాషలో గొప్పదిట్ట. జగదీష్ పట్నాయక్ పట్నంలో పేరుపొందిన విద్యాసంస్థలలో ఉద్యోగం చేస్తున్నారు.

హర్ష, హరిప్రియ పిల్లలిద్దరికి ప్రతినిత్యం భర్తృహరి రాసిన నీతి సూత్రాలను క్షుణ్ణంగా వల్లెవేయించేవాడు. సూక్తులకు చక్కని వివరణ చెప్పేవారు.

డాక్టర్స్ ఇద్దరూ మాస్టర్స్ ఫైనల్ పరీక్షలు బాగానే వ్రాశారు.

విశాఖనగరంలో జగదాంబ జంక్షన్ ప్రాంతంలో హరిప్రియ హాస్పిటల్‌ని ప్రారంభించారు. ఇద్దరూ డాక్టర్స్ అవడం వల్ల దారిద్ర్యం నుండి ధనలక్ష్మి వద్దకు చేరుకున్నారు.

ప్రతీరోజు కనకవర్షమే. హాస్పిటల్‌తోపాటు ఓ మెడికల్‌షాప్‌ను తెరిచారు. ప్రతీరోజూ ఇద్దరూ లక్షరూపాయలకుపైగా సంపాదించుకుంటున్నారు. క్యాషియర్ మరుసటి రోజు బ్యాంక్‌కు వెళ్ళి ఎకౌంట్‌లో వేయడమే పని.

నగరంలో గొప్ప ధనవంతులుగా పేరు తెచ్చుకున్నారు. హాస్పిటల్‌కు వచ్చే రోగుల సంఖ్య పెరుగుతూనే ఉంది. పొరుగు రాష్ట్రాల నుండి కూడ రోగులు వచ్చేవారు. పగలు ఏమిటో రాత్రి ఏమిటో డాక్టర్స్‌కు తెలిసేదికాదు. హరిప్రియ హాస్పిటల్‌కు మెడికల్ చెకప్‌కోసం రావాలంటే వారము రోజులుముందుగానే టోకెన్ తీసుకోవాలి. పేషెంట్ ఫీజు రూ. 200/- రూపాయలు.

పిల్లలు పెరిగి పెద్దవారు అవుతున్నారు. కానీ చదువుపై పెద్ద శ్రద్ధ చూపేవారు కాదు.

హర్ష, హరిప్రియలను విదేశాలలో చదివించి తమలాగే డాక్టర్స్‌గా స్థిరపడాలని తల్లిదండ్రుల కోరిక, హర్ష, హరిప్రియ చదువులో పెద్దగా రాణించలేకపోయారు.

తమ తల్లిదండ్రులు నరపీసులైనా పిల్లలు ఇద్దరూ ప్రతీ గురువాం షిర్డిసాయి టెంపుల్లో, శనివారము వెంకటేశ్వరస్వామి టెంపుల్లో, వృద్ధా శ్రమంలో అన్నదానం, పండ్లు పాలు, వస్త్రదానం, రిక్షా కార్మికులకు, బీదసాదలకు సాయం చేసేవారు. తల్లిదండ్రులు సంపాదించిన ధనంతో ఎన్నో సామాజిక సేవాకార్యక్రమాలు చేసి నగరంలో హర్ష, హరిప్రియ పేరు గడించారు.

విశాఖనగరంలో ఎక్కడ ఏ ప్రమాదం జరిగినా తమ హాస్పిటల్‌కు తీసుకురావడానికి అంబులెన్స్ ఏర్పాటు చేశారు. హరిప్రియ హాస్పిటల్‌లో రక్తనిధిని ఏర్పాటు చేశారు.

కాశ్మీర్‌లో ఉగ్రవాదులకు, సైనికులకు మధ్య భీకరపోరు జరిగింది. ఆ భీకర పోరులో చాలామంది సైనికులు చనిపోగా కొందరు క్షతగాత్రులు అయ్యారు. క్షతగాత్రులకు రక్తం అవసరం వచ్చింది. మేజర్ జనరల్ నుండి కాల్ వచ్చింది. హర్షవర్ధన్ విశాఖ నుండి అన్ని గ్రూప్‌లకు సంబంధించిన రక్తాన్ని విమానంలో హుటాహుటిన శ్రీనగర్‌కు తరలించారు. క్షతగాత్రులైన సైనికుల ప్రాణాలను కాపాడారు.

సామాజిక సేవాకార్యక్రమాలు ఎక్కువగా చేయడం వల్ల హర్షవర్ధన్, హరిప్రియల పేర్లు దేశమంతటా మారుమ్రోగాయి. జాతీయ, అంతర్జాతీయ పత్రికలతోపాటు టివి ఛానల్స్‌లో వాళ్ల గొప్పతనాన్ని హైలైట్ చేస్తూ ప్రసారం చేశాయి. రిపబ్లిక్ వేడుకలలో దేశాధినేత ఘనంగా హర్షవర్ధన్, హరిప్రియలను సత్కరించారు.

ఈ ఘన సత్కారానికి సంతోషించి విద్యాభివృద్ధి కోసం దేశవ్యాప్తంగా పాఠశాలలు ఏర్పాటు చేశారు.



# ప్రజాభిమాని "రమేష్‌చంద్"

1947లో అతి సామాన్య రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి చదువుకొని తనకెంతో ఇష్టమైన ఉపాధ్యాయ వృత్తిని చేపట్టారు శ్రీ రమేష్‌చంద్.

ఉపాధ్యాయునిగా 1966 లో కృష్ణాజిల్లా జగ్గయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేరిన రమేష్‌చంద్ 2005 డిసెంబర్‌లో రిటైర్ అయినారు. సుమారు 40 సం॥లు ఉపాధ్యా యునిగా పనిచేసిన ప్రతి పాఠశాలలో తనదైన ముద్రవేయగలిగారు. గ్రామాల్లో ప్రజల మనిషిగా నిలిచిపోయారు. సామాన్య, పేద విద్యార్థుల్ని ప్రోత్సహించేవారు, చదువు కొరకు ఆర్థికంగా సాయం చేసేవారు. పాఠశాలల్లో వార్షికోత్సవాలు నిర్వహించడం ద్వార విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీయడమేగాక ప్రజల్ని పాఠశాలల్లో భాగస్వాములను చేయగలిగారు.

చదువు చెప్పడమేగాదు నిరంతరం పుస్తకాలు చదవడం ఆయన ప్రత్యేక లక్షణం. అందుకే పాఠ్యాంశాల్లోని విషయాలే కాదు, సమాజంలో ప్రతి విషయాన్ని ఆయన నిశితంగా పరిశీలించి విశదీకరించేవారు. సమాజంలో పేదరికం పోవాలనే ఆశయంతో ప్రజా ఉద్యమాల్లో పనిచేశారు. వారి సతీమణి అరుణకుమారి మరణాంతరం "అరుణ ఛారిటబుల్ ట్రస్ట్"ను ఏర్పాటుచేసి ట్రస్టు కార్యదర్శిగా బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి, పాఠశాలల్లో త్రాగునీరు, వసతుల ఏర్పాటుకు ప్రశంసనీయమైన కృషి చేశారు.

**ఉద్యమ నేతగా:** కృష్ణజిల్లాలో యుటియఫ్ ప్రారంభించిన వ్యక్తులలో ఒకరు రమేష్‌చంద్ గారు. చిరునవ్వుతో, ఆప్యాయతతో ఉపాధ్యాయుల్ని పలకరించడమేగాదు వారి సమస్యలకు పరిష్కారం చూపేవారు. కృష్ణా జిల్లా కమిటీలో అనేక సంవత్సరాలు బాధ్యతల్లో ఉన్నప్పటికి 2003 నుండి రిటైర్ అయ్యేవరకు జిల్లా ప్రధానకార్యదర్శిగా ఆనాటి పరిస్థితుల్లో ఉద్యమ ఐక్యతకు ఎంతో కృషి చేశారు.

ఉద్యమ నాయకునిగా నిత్యం ప్రజలతో సంబంధాలు కలిగి, మంచి ఉపాధ్యాయునిగా, ఆదర్శంగా నిలిచిన రమేష్‌చంద్ నేటి ఉపాధ్యాయులకు మార్గదర్శకులు. వారి మృతి, పేద ప్రజలకు, ఉపాధ్యాయ ఉద్యమానికి తీరనిలోటు.

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ శ్రీ రమేష్‌చంద్ మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుతోంది.

## మార్గదర్శి

కార్మిక, శ్రామిక బడుగు, బలహీన అనాథ పిల్లలకు ఉచితంగా హాస్టల్ సౌకర్యంతో పాఠశాలలు ఏర్పాటుచేశారు. అక్షరాస్యత వల్లనే ఆర్థిక అభివృద్ధి జరుగుతున్నది. ప్రాథమిక పాఠశాలల్లో ఎక్కువగా నైతిక విలువలు బోధించే పాఠ్యాంశాలు బోధించేవారు. ఈ పాఠశాల్లో చదువుకున్న విద్యార్థులు దేశ విదేశాలలో అనేకరంగాలలో స్థిరపడ్డారు.

దేశాన్ని పాలించే పాలకులు కుబేరులు అవుతున్నారు తప్ప, బీద సాదలలో మార్పులేదు. కూడు గుడ్డా నినాదం నినాదంగానే మిగిలింది. దేశంలో అవినీతి అనేది గబ్బుపట్టిన పుండులా పెరిగిపోతుంది.

ఎన్నికలు రానేవచ్చాయి. హరిప్రియ మది రాజకీయాలవైపు మళ్ళింది. "సుపరిపాలన" అనే రాజకీయ పార్టీని స్థాపించింది. ఎన్నికల కోసం రాజకీయ పార్టీలు వ్యూహ ప్రతివ్యూహాలు పన్నుతున్నాయి. ప్రజాస్వామ్యం కలుషితం అయిపోయింది. కుల, మతాల ప్రాతిపదికన దేశం విడిపోయింది. హరిప్రియ బడుగు బీద పేద వర్గాల మదిని సామాజిక సేవ చేయడంతో దోచుకున్నారు.

హరిప్రియ తన ఎన్నికల ప్రణాళికలను ప్రకటించారు. భూపంపిణీ, పటిష్టమైన విద్యావ్యవస్థ, వైద్యం, రహదారులు, నీటి ఆనకట్టల నిర్మాణము, విద్యుత్ నగరాలను పటిష్టపరచడం, బీదలకు, వృద్ధులకు ఆశ్రమాలు ఏర్పాటు. విద్యతోనే వ్యక్తిగత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి జరుగుతుంది.

ఎన్నికలు జరిగాయి. సుపరిపాలన పార్టీ ఘనవిజయం. హరిప్రియ ముఖ్యమంత్రి పీఠం అధిరోహించింది.

ప్రాథమిక విద్య పటిష్టతకు కమీషన్ ఏర్పాటు, పర్యావరణ పరిరక్షణకు ప్రతీ పల్లెలో ప్రతీ ఇంటికీ మొక్కలను పంచి పెట్టింది. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అన్నట్లు ప్రతీ పల్లెల్లో చెట్లన్నీ చిగురించి పెద్ద పెద్ద వనాలుగా మారబోతున్నాయి. హరిప్రియ ప్రకృతి ఆరాధకురాలు.

వయోజనుల విద్యకోసం ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి ఆరు నెలల్లోనే దేశం మొత్తం మీద అక్షరాస్యత క్రమంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలోకి తీసుకువెళ్ళింది.

భూపంపిణీ చేసి నీటి సౌకర్యం కల్పించింది. పాడి పెరిగింది. పంటలు సమృద్ధిగా పండాయి.

అనతికాలంలోనే ప్రగతి అధమస్థానం నుండి అగ్రస్థానానికి దూసుకెళ్లింది.

ఏడాదికాలం గడిచింది. వార్షికోత్సవ ఏర్పాట్లు జరుగుతున్నాయి. టీవీ ఛానల్స్ ఆమె ముఖాముఖి కార్యక్రమాన్ని ప్రసారం చేశాయి.

మీరు గొప్ప ఛార్మింగ్ నాయకురాలుగా పేరు సంపాదించడానికి కారణం ఎవరు ప్రశ్నిస్తే చిన్నతనంలో తనకు పాఠాలు ఏర్పిన సంస్కృత తెలుగు మాస్టారు జగదీష్ పట్నాయిక్.

# చైతన్యాన్ని పెంచిన మహిళా టీచర్ల రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులు

అక్టోబర్ 12,13 తేదీలలో విజయవాడలో మాంటిస్సోరి మహిళా కళాశాలలో రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి అధ్యక్షతన రెండు రోజుల మహిళా ఉపాధ్యాయుల అధ్యయన తరగతులు జరిగాయి. ఈ శిక్షణా తరగతులకు రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు. 12వ తేదీన ఈ తరగతులను యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ప్రారంభించారు. పాఠశాల విద్యారంగంలో 41%గల మహిళా టీచర్లు ఉద్యమాలలోనికి రావాలని, సృజనాత్మక అంశాలను విద్యారంగంలో ఆవిష్కరించాలని, సర్వేలు వంటి అంశాలను చేపట్టి నూతన విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. ప్రారంభ ఉపన్యాసం తరువాత ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ "సమాజ పరిణామక్రమంలో స్త్రీ - ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలు" పై బోధించారు.

మధ్యాహ్నం ఐద్వా రాష్ట్ర ప్రధానకార్యదర్శి డి.రమాదేవి పాఠశాల విద్యారంగంలో పనిచేస్తున్న మహిళా టీచర్లు ఉద్యమాల్లో భాగస్వామ్యం, సమాజమార్పులు, సామాజిక అంశాలపట్ల స్పందించాల్సిన అవసరాలను గురించి బోధించారు.

13వ తేదీ ఉదయం సిఐటియు నాయకులు మిరియం వెంటేశ్వర్లు "ప్రపంచీకరణ - విధానాలు - మహిళలు, విద్యపై ప్రభావం"అనే అంశాన్ని బోధించారు. మధ్యాహ్నం రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి విద్యారంగంలో తాజా పరిణమాలు, ఉపాధ్యాయుల సమస్యల గురించి, విద్యావికాస వేదిక కార్యక్రమాలలో మహిళా టీచర్ల భాగస్వామ్యం గురించి తెలియజేశారు.

రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి భవిష్యత్ కర్తవ్యాలను వివరించారు. సర్వేలు, సామాజిక కార్యక్రమాలు, మహిళా టీచర్ల సమస్యలపై ఇ-మెయిల్ క్యాంపెయిన్స్, సంతకాల సేకరణ వంటి అంశాలపై ప్రణాళికను ప్రకటించారు.

అనంతరం ఈ తరగతులలో పాల్గొన్న అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు చర్చలలో పాల్గొని మాట్లాడారు. 127మంది మహిళా టీచర్లు పాల్గొన్నారు. ప్రతినిధులలో శ్రీకాకుళం నుండి విజయకుమారి, విజయనగరం నుండి జి.నిర్మల, తూర్పుగోదావరి నుండి ఎం.విజయగౌరి, పశ్చిమగోదావరి నుండి కృష్ణా బేగం, గుంటూరు నుండి ఆదిలక్ష్మి, నెల్లూరు నుండి రమాదేవి, ప్రకాశం నుండి రాజసులోచన, చిత్తూరు నుండి నిర్మల చర్చలలో పాల్గొన్నారు. మంచి సూచనలు చేశారు. అధ్యయన తరగతులు వారి వారి పని విధానానికి ఉపయోపడ్డాయని అభిప్రాయపడ్డారు. తరగతులకు హాజరైన టీచర్లు పాటలు ఆలపించి అందరినీ ఉత్సాహపరిచారు.

**అనంతరం భవిష్యత్ కర్తవ్యాలు తీర్మానించడం జరిగింది :**

1. జిల్లాలో ఎక్కువ సంఖ్యలో గల బాలికల పాఠశాలలను 1, ఆదర్శ పాఠశాలను ఎంపిక చేసుకొని సమగ్ర సర్వే చేయాలి. రిపోర్టు రాష్ట్ర కేంద్రానికి పంపాలి. (తేది.28.10.2015 నుండి 06.11.2015 వరకు)
2. రెండు సంవత్సరాల శిశుసంరక్షణ సెలవు, అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి ఇ-మెయిల్ మరియు సంతకాల సేకరణ కార్యక్రమం (తేది.09. 11.2015 నుండి 19.11.2015 వరకు) చేయాలి.
3. సావిత్రిభాయిపూలే జన్మదినం (జనవరి 3)ను జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తూ రాష్ట్రపతికి, ప్రధానమంత్రికి సంతకాల సేకరణతో మెమోరాండం సమర్పిండం. (తేదీ 10.11.2015 నుండి 20.11.2015 వరకు)
4. బాలికల ఆత్మరక్షణ కోర్సుల ప్రవేశానికి ప్రాతినిధ్యాలు చేయడం.
5. ఇతర రంగాల ఉద్యోగులకు సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించడం.
6. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మహిళా విభాగం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం.
7. మహిళా టీచర్లు, ఉద్యోగినులతో రౌండుటేబుల్స్ / సదస్సులు / స్టడీ సర్కిల్స్ నెలకొకసారి నిర్వహించడం.
8. సామాజిక ఉద్యమాలు నిర్వహించడం / నిర్వహించే వారితో కలిసి పనిచేయడం.

ఈ అధ్యయన తరగతులలో ప్రారంభ, ముగింపు సమావేశాలలో ఎమ్మెల్సీ బి.నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శులు పి.లీల, పి.జయప్రభ, కె.శ్రీనివాసరావు, జి.గిరిధర్, రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీదేవి, రాజసులోచన, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కృష్ణాజిల్లా కమిటీ శిక్షణా తరగతుల నిర్వహణలో పాల్గొన్నారు.

## STFI మహిళా ఉపాధ్యాయుల జాతీయ సదస్సు జయప్రదం చేయండి!

### 2015 నవంబర్ 22,23; హైదరాబాద్

దేశవ్యాప్తంగా మహిళా ఉద్యమాలు పురోగమిస్తున్నాయి. ఉపాధ్యాయుల్లో 40%పైగా మహిళా ఉపాధ్యాయులున్నారు. ప్రపంచీకరణ మహిళల జీవితాల మీద, ఉద్యోగుల మీద తీవ్ర ప్రభావం చూపుతున్నది.

బాలికలు, మహిళలు పని ప్రదేశాలలో, బయట వివిధ రకాల వివక్షత ఎదుర్కొంటున్నారు. కనీస రక్షణ కరువవుతోంది. కార్యాలయాల్లో, పాఠశాలల్లో పరిస్థితులు దీనికి భిన్నంగా లేవు. మౌలిక సదుపాయాలు సైతం లేని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరివల్ల విద్యార్థుల్లో ప్రత్యేకంగా బాలికల్లో డ్రాపౌట్లు పెరుగుతున్నారు.

మహిళా ఉపాధ్యాయుల ప్రత్యేక సమస్యలు, మహిళలుగా ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి దేశవ్యాపిత ఉద్యమం నిర్మించే లక్ష్యంతో మహిళా ఉపాధ్యాయుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నాము.

ఈ సదస్సులో మహిళా రిజర్వేషన్ బిల్లు, మహిళలు - మీడియా సంస్కృతి; మహిళలు, బాలికల హక్కులు - సమస్యలు; మహిళా ఉపాధ్యాయుల సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించి కార్యాచరణ రూపొందించుకుందాం.

నవంబర్ 22,23 తేదీలలో హైదరాబాద్, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే జాతీయ సదస్సులో మహిళా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆహ్వానిస్తున్నాము.

### ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారంలో జాప్యం తగదు

ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారంలో ఆర్థికశాఖ వైఖరి గర్హనీయమని ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి హామీలు అమలు కావడం లేదని జెఏసి ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్యవేదిక అక్టోబర్ 29న విజయవాడ యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో జెఏసి చైర్మన్ పి.అశోక్‌బాబు అధ్యక్షతన సమావేశమైంది. పిఆర్‌సి అనుబంధ ఉత్తర్వులు విడుదల చేయకపోవడం, పబ్లిక్ సెక్టార్ ఉద్యోగులకు పిఆర్‌సి మరియు 60 సం॥లకు పదవీ విరమణ వయస్సు పెంచకపోవడం, కాంట్రాక్టు, కంటింజెంట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయకపోవడం, హెల్త్‌కార్డులు పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం, డిఏ జిఓలు విడుదలలో జాప్యం పట్ల జెఏసి సెక్రటేరియట్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యాలయాల తరలింపు, అద్దె భవనాలలో నిర్వహణ ఆర్థికభారమని సమావేశం అభిప్రాయపడింది.

నూతన పిఆర్‌సి సిఫార్సుల మేరకు అన్నిరకాల అలవెన్సులు పెంచాలని, గ్రాట్యుటీ, కమ్యుటేషన్ ఉత్తర్వులు యివ్వాలని, కంటింజెంట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, ప్రభుత్వరంగ ఉద్యోగులకు 60సం॥లు పదవీ విరమణ వయస్సు పెంపు, డిఏ విడుదలపై కేబినెట్ అనుమతి పేరుతో కాలాయపన చేయడం సరికాదని ఈ విషయమై ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని వెంటనే ఉత్తర్వులు విడుదల చేయాలని, ప్రభుత్వరంగ, గురుకులాల, మోడల్ స్కూల్ సిబ్బందికి నూతన పిఆర్‌సి అమలుకు ఉత్తర్వులు యివ్వాలని డిమాండ్ చేసింది.

మధ్యాహ్నం ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి సతీష్‌చంద్రను కలిసి ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని జెఏసి నాయకత్వం విజ్ఞప్తి చేసింది. దీనిపై సతీష్‌చంద్రగారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శితో మాట్లాడి త్వరలో ఉత్తర్వులు యిప్పిస్తామని హామీ ఇచ్చారు. పిఆర్‌సి అనుబంధ ఉత్తర్వులు ఫైలు నవంబర్ 2వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశానికి పెడతామని ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి పివి రమేష్ తెలిపారు.

జెఏసి సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు, కో-చైర్మన్లు కె.నర్సింహారెడ్డి, ఎన్.రఘురామిరెడ్డి, ఎం. కమలాకరరావు, డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి, జి.హృదయరాజు, కోశాధికారి వీరేంద్రబాబు, సుబ్రహ్మణ్యం, ఎం.సోమేశ్వరరావు, డి.మణికుమార్, కె.శ్రీనివాస్‌కుమార్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీసులు ప్రావెన్సిలైజ్ చేయాలి

మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీసులు ప్రావెన్సలైజ్ చేయాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఉపకార్యదర్శి వి.నాగమణి గారికి యుటియఫ్ మరియు పిడియఫ్ ఎమ్మెల్సీలు అక్టోబర్ 9న కలిసి విజ్ఞప్తి చేయడమైనది. మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్‌రూల్స్ వెంటనే ప్రకటించాలని కోరడమైనది. మున్సిపల్ ఉపాధ్యాయులకు, పాఠశాలలకు విద్యాశాఖ నిబంధనలే అమలు జరుగుతున్నాయని, మున్సిపల్ ఉపాధ్యాయుల నియామకాలు విద్యాశాఖ ద్వారానే జరుగుతున్నాయని, 010 హెడ్ ద్వారా జీతాలు చెల్లింపు చేస్తున్నారని ఈ నేపథ్యంలో మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీసులను కూడా ప్రావెన్సలైజ్ చేయాలని, ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్‌రూల్స్ పరిధిలోకి వీరిని కూడా తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలని యుటియఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఐ.వెంకటేశ్వర రావు, పి.బాబురెడ్డి, పిడియఫ్ ఫ్లోర్‌లీడర్ వి.బాలసుబ్రమణ్యంలు వి.నాగమణి గారితో చర్చించారు. న్యాయశాఖ సలహా మేరకు సర్వీస్‌రూల్స్ ఫైల్ విద్యాశాఖకు పంపామని అది వచ్చిన వెంటనే సర్వీస్‌రూల్స్ విడుదల చేస్తామని తెలిపారు. మున్సిపల్ ఉపాధ్యాయులు సర్వీసులు కూడా లోకల్ క్యాడర్ ఆర్గనైజేషన్ చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరడమైనది. అంతకు ముందు విద్యాశాఖ కార్యదర్శి ఆర్.పి.సిసోడియా గారిని కలిసి మున్సిపల్ సర్వీస్‌రూల్స్ ఫైల్ పరిశీలించి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు తిరిగి పంపించాలని విజ్ఞప్తి చేశాము. ప్రస్తుతం విద్యాశాఖ వారు పాఠశాల డైరెక్టరేట్ రిమార్క్స్ కొరకు పంపించారు.



ఐ.వెంకటేశ్వరరావు
UTF రాష్ట్రఅధ్యక్షులు

### వెబ్ కౌన్సిలింగ్ - అనుభవాలు

రాష్ట్రంలో మొదటిసారిగా విద్యాశాఖ బదిలీల్లో నూతన ప్రయోగం చేశారు. వెబ్ కౌన్సిలింగ్‌పై అన్ని సంఘాలకు, అధికారులకు డెమో క్లాసు నిర్వహించారు. గతంలో జరిగిన అక్రమాలు అవినీతికి అవకాశం లేకుండా కౌన్సిలింగ్ జరుగుతుందని సంఘాలు అంగీకరించాయి.

ప్రభుత్వ (పైరవీ) బదిలీలు నిలిచిపోయిన నేపథ్యంలో ఈ కౌన్సిలింగ్ పలు కారణాలతో వాయిదాపడి సెప్టెంబర్ మొదటి వారంలో ప్రారంభమై నెలరోజులు నడిచింది. సహజంగానే ఉపాధ్యాయుల్లో అసహనం మొదలైంది.

ప్రభుత్వం ప్రతిభ ఆధారిత పాయింట్లు ఇవ్వాలని చేసిన ప్రతిపాదనను ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకించాయి. అయితే ముఖ్యమంత్రి జోక్యంతో ప్రతిభా పాయింట్లు తప్పనిసరైనవి. అప్పటికి రికార్డులతో ఋజువులు వున్న వాటికే పాయింట్లు ఇవ్వాలని ప్రతిపాదించారు.

ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చిన తర్వాత అమలులో జిల్లా / మండల స్థాయి అధికారుల్లో ఎక్కువమంది బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం వలన ప్రతిభ ఆధారిత పాయింట్లు కేటాయింపుల్లో అనేక అసంబద్ధాలు చోటుచేసుకున్నాయి. కొందరు తమ స్వార్థంకోసం కూడ చేశారు. ఫలితంగా నిజాయితీగా ఉన్న టీచర్లు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. అందరిలో కలిగిన ఆందోళన, అసహనం, తీవ్రమైన దుష్ప్రచారానికి దారితీసింది. ఏదో జరిగిపోయింది అన్న ప్రభావం కల్గించే ప్రయత్నం చేశారు. టీచర్లను సోషల్ మీడియా ద్వార గందరగోళంలో పడేశారు.

సమస్యలపై ఎప్పటికప్పుడు క్లారిఫికేషన్స్ ఇప్పించడంలో రాష్ట్ర అధికారులు బాగా స్పందించారు, కాని అమలు చేయడంలో కొన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ప్రకాశం, శ్రీకాకుళం జిల్లాల్లో అధికారుల వల్ల కొన్ని పాఠశాలలు పోస్టుల రద్దు కాబడినాయి. దీనిపై ప్రత్యేక విచారణకు డిమాండ్ చేశాము. మరో ఇద్దరు డిఇఓలు సస్పెండ్ కాబడినారు.

మొదటిసారిగా వెబ్‌కౌన్సిలింగ్ కావడంతో అవగాహన లేక కొందరు ఇబ్బందిపడ్డారు. అలాగే సాంకేతిక కారణాలతో జిఓలలో ఉన్న నిబంధనలు కొన్ని అమలుకాలేదు.

చివరకు ఆప్షన్స్ ప్రకారం పోస్టింగ్స్ వచ్చిన తర్వాత ఉపాధ్యాయుల్లో కొంత నమ్మకం ఏర్పడింది. ఇప్పటికి కొన్ని సమస్యలు ఉన్నాయి. వాటి పరిష్కారం కోసం విద్యాశాఖ కార్యదర్శి, డైరెక్టర్‌గారిని కలిసి విజ్ఞప్తి చేయడమైనది. త్వరలో పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు.

**అప్పీల్స్ పరిష్కరించాలి**

విద్యాశాఖలో మొదటిసారిగా జరిగిన వెబ్ కౌన్సిలింగ్ విజయవంతం అయినప్పటికి సాంకేతిక కారణాలతో కొన్ని సమస్యలు ఏర్పడ్డాయి. అలాంటి అప్పీల్స్ జిల్లా విద్యాశాఖాధికారుల ద్వారా రప్పించుకొని పరిష్కరించాలని నవంబర్ 2న పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి మరియు డైరెక్టర్‌లను ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం, ఐ.వెంకటేశ్వరరావు కలిసి విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ ఉత్తర్వుల్లో ఉన్న నిబంధనలు సాఫ్ట్‌వేర్‌లో లేకపోవడం వల్ల బాలికల పాఠశాలలు కొన్నిచోట్ల పురుషులకు కేటాయించబడటం, మీడియం వారిగా సీనియారిటీ లిస్టులు, వేకెన్సీలు స్పష్టత లేకపోవడం వలన మీడియంతో సంబంధం లేకుండా పాఠశాలలు కేటాయింపు, రేషనలైజేషన్ అమలులో పలుమార్లు మార్పులు తేవడం వల్ల కొంత మంది అవసరం లేకపోయినా బదిలీ కావడం, ఇంటర్ మేనేజ్మెంట్‌కు బదిలీ, సీనియర్లకు రావలసిన వేకెన్సీలు జూనియర్లకు కేటాయింపు, ఆప్షన్ ఇవ్వడంలో అవగాహన లోపం వల్ల జీరో ఆప్షన్స్ వంటి సమస్యలు కొన్ని జిల్లాల్లో వచ్చాయి. ఈ అప్పీల్స్ పరిశీలించి తగు చర్యలు తీసుకొంటామని విద్యాశాఖ అధికారులు హామీ ఇచ్చారు.

**మళ్లీ రిలీవింగ్ సమస్య**

కోరుకొన్న చోటుకి బదిలీలు జరిగిన సంతోషం ఒకవైపు సబ్‌స్టిట్యూట్ లేకపోవడం వలన రిలీవ్ కాలేకపోతున్నామనే బాధ మరొకవైపు కొందరు ఉపాధ్యాయులకు అసంతృప్తి కలిగిస్తుంది. ముఖ్యంగా గత 10 సంవత్సరాలుగా సింగిల్ టీచర్స్‌గా పనిచేస్తూ సబ్‌స్టిట్యూట్‌లు లేక రిలీవ్ కాని వారికి ఈ బదిలీలలో కూడా అదే పరిస్థితి ఎదురైంది. 2013 బదిలీలలో సబ్‌స్టిట్యూట్ లేని వారికి అదే పరిస్థితి పునరావృతమైంది. హైస్కూళ్లలో సబ్‌స్టిట్యూట్ లింక్ ఆగిపోవడంతో అందరు రిలీవ్ అయ్యేదానికి అవకాశం లేకుండా పోయింది. మారుమూల ప్రాంతాల్లో పోస్టులు ఈ బదిలీలలో భర్తీ కాకపోవడంతో అనేక పాఠశాలలు సింగిల్ టీచర్ స్కూళ్ళుగానే ఉండి పోతున్నాయి. అలాంటి చోట వెంటనే ఎకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలని విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశాము.

చిత్తూరు జిల్లా కుప్పం ప్రాంతంలో నాలుగు మండలాల్లో 2013, 2015 బదిలీలలో 561 మంది బయట మండలాలకు బదిలీ అయ్యారు. కేవలం 39 మంది మాత్రమే ఈ రెండు సార్లు బదిలీలలో కుప్పం లోపలి మండలాలను కోరుకొన్నారు. దీనితో ఎవరిని రిలీవ్ చేయరాదని జిల్లా అధికారులు నిర్ణయించారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయాలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశాము.

**న్యాయ సలహా తీసుకొని కేంద్రానికి ఫైల్ పంపిస్తాం - విద్యామంత్రి**

ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్‌రూల్స్ సమస్యపై మానవవనరుల అభివృద్ధిశాఖామాత్యులు గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అక్టోబర్ 14 నాడు మంత్రి ఛాంబర్‌లో సర్వీస్ రూల్స్ కమిటీ సమావేశమై చర్చించింది. నూతనంగా రూపొందించే సర్వీస్‌రూల్స్‌పై న్యాయశాఖ అభిప్రాయాన్ని తీసుకొని వెంటనే కేంద్రానికి ఫైల్ పంపిచడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. అదేవిధంగా తాత్కాలిక ప్రాతిపదికపై ఎంఇఓ పోస్టుల భర్తీపై న్యాయశాఖ అభిప్రాయం తీసుకొని నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. చర్చలలో ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం, మిగిలిన ఉపాధ్యాయ సంఘాలు వారివారి వాదనలు విన్పించడం జరిగింది. అలాగే జూనియర్ లెక్చరర్ల ప్రమోషన్స్ కోటా 40% అమలు చేయటంపై కూడ న్యాయశాఖ సలహా తీసుకుంటామని తెలిపారు. అధికారుల నుండి సర్వీస్‌రూల్స్ కమిటీ కన్వీనర్ ఎం.వి. సత్యనారాయణ, విద్యాశాఖ కార్యదర్శి ఆర్‌పి సిసోడియా, ఉప కార్యదర్శి ఎం.సుబ్బారావు, పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ డి.మస్తానయ్య, ఎడిషనల్ డైరెక్టర్ గౌరిశంకర్, ఎమ్మెల్సీలు వి.బాలసుబ్రహ్మణ్యం, జి.శ్రీనివాసులు నాయుడు, ఏఎస్ రామకృష్ణ, ఉపాధ్యాయ సంఘాల నుండి ఐ.వెంకటేశ్వరరావు (యుటియఫ్), కె.నర్సింహారెడ్డి (ఎస్‌టియు), ఎన్.రఘురామిరెడ్డి (ఏపిటిఎఫ్ 257), జి.హృదయరాజు (ఏపిటిఎఫ్ 1938), ఎం.కమలాకరరావు (పిఆర్‌టియు), తిరుపాలు (ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం) పాల్గొన్నారు.

మున్సిపల్ ఉపాధ్యాయులను కూడ లోకల్ క్యాడర్ ఆర్గనైజేషన్ చేసేదానికి తగు చర్యలు తీసుకోవాలని, ఐటిడిఏ ఉపాధ్యాయులను కూడ ఉమ్మడి సర్వీస్ రూల్స్ పరిధిలోకి తీసుకొనేదానికి తగు చర్యలు తీసుకొనిరావాలని యుటియఫ్ తరపున విజ్ఞప్తి చేశాము.

**పండిట్, పిఇటి అప్‌గ్రేడేషన్‌కు అనుమతించాలని ఆర్థికశాఖ అధికారులకు విజ్ఞప్తి**

విద్యాశాఖ ప్రతిపాదనల మేరకు పండిట్ పోస్టులు 1450, పిఇటి పోస్టులు 1200 అప్‌గ్రేడేషన్‌కు అనుమతి ఇప్పించాలని ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి పి.వి.రమేష్, ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి హేమముని వెంకటప్పలకు విజ్ఞప్తి చేశాము. దీనిపై సానుకూలమైన నిర్ణయం తీసుకుంటామని ఆర్థికశాఖ అధికారులు హామీ ఇచ్చారు. ప్రతినిధి వర్గంలో ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, ఐ.వెంకటేశ్వర రావు, కె.నర్సింహారెడ్డి, ఎన్.రఘురామిరెడ్డి, హృదయరాజు, రవిచంద్రకుమార్ ఉన్నారు.

**అక్టోబర్ నెలాఖరు వరకు పిఆర్‌సి బిల్లులు స్వీకరణకు అనుమతి**

10వ పిఆర్‌సి జీతాల బిల్లులు చెల్లింపుకు గడువు పెంచాలని ఆర్థిక శాఖ అధికారులతో చేసిన ప్రాతినిధ్యం మేరకు అక్టోబర్ నెలాఖరు వరకు గడువు పెంచుతూ ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి హేమముని వెంకటప్ప మెమో నం.17226, తేది.12.10.2015 ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులలో అక్టోబర్ 31లోగా ఆయా డిపార్ట్‌మెంట్స్‌లోని పిఆర్‌సి పికేషన్లన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**విజయవాడ, విశాఖపట్నం సిబ్బందికి ఎ.పి.జి.ఎల్.ఐ. స్కీమ్ విస్తరణ**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత బీమా పథకాన్ని విజయవాడ, విశాఖపట్నం కార్పోరేషన్ టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బందికి నవంబర్ 2013 నుండి వర్తింప చేయాలని ఎపిజిఎల్ఐ డైరెక్టర్ మరియు ఆర్థిక శాఖ అధికారులకు పలుమార్లు చేసిన ప్రాతినిధ్యం మేరకు 137, తేది:21.10.2015 నాడు ఆర్థిక శాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. విశాఖ, విజయవాడ కార్పోరేషన్ సిబ్బందికి ఈ పథకం నవంబర్ 2015 నుండి వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే నవంబర్ 2013 నుండి ప్రీమియం మినహాయిస్తుందని ఆ తేదీ నుండి బాండ్‌లు విడుదల చేయాలని ప్రాతినిధ్యం చేయడమైనది.

**నూతన పిఆర్‌సి రేట్లు చెల్లించాలి - జెఏసి**

01.07.2013 తరువాత రిటైర్ అయిన ఉద్యోగులు పాతరేట్ల ప్రకారమే పదవీ విరమణ చెల్లింపులు చేయాలని స్టేట్ ఆడిట్ డైరెక్టర్ ఆర్థికశాఖ ఇచ్చిన వివరణ ఉత్తర్వులపై జెఏసి తరపున అక్టోబర్ 27న ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శిని కలిసి అభ్యంతరం తెలియజేశారు. 01.07.2013 నుండి 01.06.2014 (నోషనల్ పీరియడ్) మధ్య రిటైర్ అయిన వారికి గ్రాట్యూటీ చెల్లింపులో తేడా లేకపోవచ్చు. 2014 జూన్ 2 తరువాత మరణించిన వారు, వాలెంటరీ రిటైర్మెంట్ తీసుకున్న వారికి పాతరేట్లు చెల్లింపు అన్యాయం. కావున నూతన పిఆర్‌సి సిఫారసుల మేరకు గ్రాట్యూటీ, కమ్యూటేషన్ చెల్లించాలని డిమాండ్ చేశారు.

# మండల / పట్టణ కౌన్సిల్ సమావేశాలు

## తూర్పుగోదావరి జిల్లా

### అమలాపురం (రూరల్)

అక్టోబర్ 20న అమలాపురం అంబేద్కర్ భవన్‌నందు యుటియఫ్ అమలాపురం మండలశాఖ కౌన్సిల్ సమావేశం మండలశాఖ అధ్యక్షులు పెన్నాడ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి కెవిఎస్ ప్రసాద్, జిల్లా బాధ్యులు డి.వి.రాఘవులు, టి. కామేశ్వరరావు, ఎన్.విశ్వనాథ్, ఎన్.అరుణకుమారి, ఎం.వెంకటేశ్వర రావు, బేతినీడి శ్రీనివాసరావు, చలపతి తదితరులు హాజరైనారు. కార్యదర్శి నివేదికను మండల శాఖ ప్రధానకార్యదర్శి జె.సాల్మన్‌రాజు, ఆర్థిక నివేదికను కోశాధికారి ఎవివిఎస్ఎస్ మూర్తి, కుటుంబ సంక్షేమ నివేదికను పితాని రమేష్, పత్రిక నివేదికను విశ్వప్రసాద్, సంతాప తీర్మానాలను ఎం.ఈశ్వరరావు, భవిష్యత్ కర్తవ్యాలను కె.భాస్కర రామా రావు, తీర్మానాలను కె.గోవిందరాజులు ప్రవేశపెట్టారు. నివేదికలపై చర్చలు, ఆమోదం అనంతరం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. జిల్లా కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరావు ఎన్నికల అధికారిగ వ్యవహరించారు.

**నూతనంగా ఎన్నికైన ఆఫీస్ బేరర్స్ :** గౌరవాధ్యక్షులు కె.భాస్కరరామా రావు, అధ్యక్షులు పెన్నాడ శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షులు ఎం. ఈశ్వరరావు, పి.ఎన్.శిరోమణి, ప్రధానకార్యదర్శి జె.సాల్మన్‌రాజు, కోశాధికారి ఎవివిఎస్ఎస్ మూర్తి, కార్యదర్శులు పితాని రమేష్, ఎస్వి సుబ్బలక్ష్మి, పివివి విశ్వప్రసాద్, డివి రమణ, ఆకుల ఆదినారాయణ, కె.గోవిందరాజులు, కెవిఎస్ శ్రీధర్, వియుఎస్ సాగర్, కె.మధు, జి. పుల్లయ్యశెట్టి, ఆడిటర్ ఎన్.వి.రమణ.

### అమలాపురం (టౌన్)

అక్టోబర్ 20న అంబేద్కర్ భవన్‌నందు యుటియఫ్ అమలాపురం పట్టణశాఖ కౌన్సిల్ సమావేశం పట్టణశాఖ కౌన్సిల్ సమావేశం పట్టణ శాఖ అధ్యక్షురాలు పి.ఎస్ శిరోమణి అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి నివేదికను పట్టణశాఖ ప్రధానకార్యదర్శి కె.వెంకటేశ్వర్లు, ఆర్థిక నివేదికను కోశాధికారి బొక్కా రామకృష్ణ, కుటుంబ సంక్షేమ నివేదికను పిహెచ్‌పి వర్మ ప్రవేశపెట్టారు. నివేదికలపై చర్చ ఆమోదం అనంతరం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికల అధికారిగా జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎన్.విశ్వనాథ్ వ్యవహరించారు.

**నూతనంగా ఎన్నికైన ఆఫీస్ బేరర్స్ :** గౌరవాధ్యక్షులు బిఆర్ కామేశ్వర రావు, అధ్యక్షులు పిఎస్ శిరోమణి, అసోసియేట్ అధ్యక్షులు పిహెచ్ ప్రసాదవర్మ, వై.నిర్మల, ప్రధానకార్యదర్శి కె.వెంకటేశ్వర్లు, కోశాధికారి బి.రామకృష్ణ, కార్యదర్శులు కె.కృష్ణ, బి.సంపదరావు, కర్రా శ్రీనివాస్, జి.రాఘవేంద్రరావు, ఎన్.వి.రమణ, పి.బాపూజీ, ఆర్.వసంత, ఆడిటర్ కె.గోపాలకృష్ణ.

### అయినవిల్లి

అక్టోబర్ 4న జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, ముక్తేశ్వరం నందు అయినవల్లి మండలశాఖ కౌన్సిల్ సమావేశం మండలశాఖ అధ్యక్షులు జి.బంగార్రాజు అధ్యక్షతన జరిగింది. కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు హాజరైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ డిటెన్షన్ విధానానికి యుటియఫ్ వ్యతిరేకమన్నారు. ఈ విధానం వల్ల పేద, బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుకు దూరమయ్యే ప్రమాదముందన్నారు. ప్రాథమిక స్థాయిలో మాతృభాషలోనే విద్యాభ్యాసం జరగాలని, సెకండరీ స్థాయిలో సమాంతరంగా తెలుగు, ఆంగ్ల మాధ్యమాలు ఉండవచ్చని తెలియ జేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని పంచాయితీరాజ్ టీచర్ల లోకల్ క్యాడర్ ఆర్గనైజేషన్ కొరకు ప్రతిపాదనలు పంపాలన్నారు. తొలుత జరిగిన పతాకావిష్కరణల అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఉద్యమ సీనియర్ నాయకులు గుర్రాల శ్రీరామమూర్తి తన వద్ద దశాబ్దాల నుండి సేకరించిన, కొనుగోలు చేసిన విలువైన అభ్యుదయ సాహిత్యాన్ని యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లాశాఖకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాశాఖ గుర్రాల శ్రీరామ మూర్తి ఘనంగా సత్కరించింది. నూతన కౌన్సిల్ సమావేశంలో కార్యదర్శి నివేదికను మండల శాఖ ప్రధానకార్యదర్శి బి.శ్రీనివాసరావు, ఆర్థిక నివేదికను కోశాధికారి ఎం.రామకృష్ణ, కుటుంబ సంక్షేమ నివేదికను బైరిశెట్టి శ్రీనివాసరావులు ప్రవేశపెట్టారు. నివేదికలపై చర్చలు, ఆమోదం అనంతరం ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఎన్నికల అధికారికిగా జిల్లా కార్యదర్శి పెంకే వెంకటేశ్వరరావు వ్యవహరించారు.

**నూతనంగా ఎన్నికైన ఆఫీస్ బేరర్స్ :** గౌరవాధ్యక్షులు కె.కాశీపతి, అధ్యక్షులు జి.బంగార్రాజు, అసోసియేట్ అధ్యక్షులు డి.శ్రీనివాసరావు, హెచ్.కృష్ణకుమారి, ప్రధానకార్యదర్శి బి.శ్రీనివాసరావు, కోశాధికారి ఎం.రామకృష్ణ, కార్యదర్శులు బైరిశెట్టి శ్రీనివాసరావు, జి.గోపాలకృష్ణ, ఎస్.నాగేశ్వరరావు, కె.సాయిసుబ్బలక్ష్మి, వి.సత్యనారాయణ, ఎం.ఎన్. వి. భాస్కరరావు, కె.సురేష్‌బాబు, బి.సందీప్, ఎస్.నాగేశ్వరరావు, ఆడిటర్ జి.సూరిబాబు.

### రామచంద్రపురం (టౌన్)

అక్టోబర్ 9న శ్రీ రాజీవ్ గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల నందు రామచంద్రపురం పట్టణ శాఖ కౌన్సిల్ సమావేశం పట్టణశాఖ అధ్యక్షులు డి.ఏడుకొండలు అధ్యక్షతన జరిగింది. ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శిగా ఎంఆర్‌సి మోహన్ వ్యవహరించారు.

**నూతనంగా ఎన్నికైన ఆఫీస్ బేరర్స్ :** గౌరవాధ్యక్షులు టేకుమూడి నాగేశ్వరరావు, అధ్యక్షులు చేగొండి వీరవెంకట సత్యనారాయణ మూర్తి, అసోసియేట్ అధ్యక్షులు దూళ్ళ వీరేంద్రబాబు, గొడవర్తి శ్రీదేవి, ప్రధానకార్యదర్శి గెద్దాడ వీరహనుమాన్, కోశాధికారి గరగ ఈశ్వరరావు, కార్యదర్శులు ఎంఎఆర్ సంధ్యావళి, కె.రామకృష్ణమూర్తి, పి.వెంకట రమణ, వై.వెంకట్రావు, జి.వీరభద్రరావు, జి.సత్యనారాయణ, వి.శ్రీ వెంకటకృష్ణ రామారావు, ఆడిటర్ జి.కృష్ణ.

## పశ్చిమగోదావరి జిల్లా

### తణుకు (మం)

తణుకు మండలం నూతన కౌన్సిల్ సమావేశం అక్టోబర్ 9న జరిగింది. 2015-16 సం॥ తణుకు మండల నూతన కమిటీని ఎన్ను కోవడమైనది.

# ప్రశ్నోత్తరాలు



*నిర్వహణ :* **టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు,**
**ఐక్య ఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు**
**mail : ikyopadhyaya1975@gmail.com**

ప్రశ్న : **మా నాన్నగారు ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవీ విరమణ చేసిన తర్వాత ఇటీవల మరణించారు. మా కుటుంబంలో కుటుంబ పింఛను అర్హులు లేరు. నేను వితంతు కుమార్తెను. నాకు కుటుంబ పింఛను వచ్చే అవకాశం వుందా? తెలుపగలరు. నాకు ఇతర ఆదాయం ఏదీ లేదు. నా వయస్సు 45 సం॥లు. -ఎమ్.లక్ష్మి,** చిత్తూరు జిల్లా

**జవాబు :** వుంది. జిఓ నం.353 ఆర్థిక; తేది.04.12.2010 ప్రకారం మీకు కుటుంబ పింఛను వచ్చే అవకాశం వుంది. దాని కొరకు మీ తండ్రి, మీ తల్లి, మీ భర్త మరణధృవ పత్ర ములతో పాటు మీరు మీ తండ్రిగారిపై పూర్తిగా ఆధార పడి యున్నారని మీ స్వంత డిక్లరేషన్ మరియు మీ భర్త పేరును ధృవపరుస్తూ సంబంధిత తహసీల్దార్ సర్టిఫికెట్ జతపరచి పెన్షన్ ప్రతిపాదనలు ఏ.జి. కార్యా లయానికి పంపుకొండి.

ప్రశ్న : **నేను 374 రోజులు జీతనష్టపు సెలవు వాడుకొని యున్నాను. ఆ కాలానికి నాకు అర్ధజీతపు సెలవు, సంబంధిత సెలవు జమ చేయబడుతుందా?**
**- షేక్ రహమాన్,** కడప

**జవాబు :** ఆంధ్రప్రదేశ్ సెలవు నిబంధనలు -1933నందలి నిబంధన 13(ఎ) ప్రకారము జీతనష్టపు సెలవు కాలానికి కూడా అర్ధజీతపు సెలవు జమ చేయబడుతుంది. సంబంధిత సెలవు పనిచేసిన కాలానికి జమ చేయ బడుతుంది.

ప్రశ్న : **నేను 15-16-2008 నాటికి 24 సం॥ల సర్వీస్ పూర్తి చేసుకొని ఉన్నాను. 16 సం॥లు మంజూరు చేసియున్నారు. కాని అర్హతలేదని 24 సం॥ల స్కేలు మంజూరు చేయ లేదు. నాకు 18 సం॥ల స్కేలు వచ్చే అవకాశం వుందా? ఎప్పటినుండి వస్తుంది?**
**- వెంకటేశ్వరరావు,** గుంటూరు

**జవాబు :** మీకు 18 సం॥ల ఇంక్రిమెంట్ మంజూరు చేయాలి. మెమో నం.02340-ఏ/163/పిసి.11/2011 ఆర్థికశాఖ; తేది.09.09.2011 ప్రకారము 01.02.2010 నుండి మీకు 18 సం॥ల ఇంక్రిమెంట్ మంజూరు చేయబడుతుంది.

ప్రశ్న : **నేను 31.01.2014న పదవీ విరమణ చేసియున్నాను. నాకు పాత పిఆర్సి ప్రకారమే పెన్షన్ మంజూరు చేయబడింది. నూతన పిఆర్సి వర్తించే అవకాశం వుందా?**
**- కె.నిర్మల,** తణుకు

**జవాబు :** 01.07.2013 నాటికి మీ మూలవేతనం ఆధారంగా 2015 పిఆర్సి స్కేళ్ళలో మీ వేతనము స్థిరీకరించ బడుతుంది. తదుపరి మీకు రివైజ్డ్ పెన్షన్ కొరకు ఏజి కార్యాలయానికి పంపుకోవాలి.

ప్రశ్న : **నూతన పిఆర్సిలో జిఐఎస్ స్లాబుల వివరాలు తెలపగలరు. - వినాయక్ శర్మ,** నెల్లూరు

**జవాబు :** నూతన పిఆర్సిలో జిఐఎస్ స్లాబులకు సంబంధించిన జిఓ వెలువడలేదు.

ప్రశ్న : **ప్రస్తుత బదిలీలలో ఒకే రోజు సర్వీస్‌లో చేరిన ఇరువురు ఉపాధ్యాయులము ఒకే పాఠశాలలో చేరియున్నాము. ఇరువురిలో ఎవరు సీనియర్. - కె.జోజప్ప,** కర్నూలు

**జవాబు :** డిఎస్సి ర్యాంకు ఆధారంగా నిర్దేశించబడిన సీనియార్టీ ప్రకారము సీనియర్ నిర్ణయించబడతారు.

ప్రశ్న : **అప్రెంటీస్ కాలంలో ఒక ఉపాధ్యాయునికి 15 రోజులు అర్ధ వేతనపు సెలవు మంజూరు చేసియున్నారు. వారికి 15 రోజులు ఆలస్యంగా టైంస్కేల్ మంజూరు చేసినారు? సరియైనదేనా? - బి.శ్రీనివాసరావు**

**జవాబు :** సరియైనది కాదు. పాఠశాల సంచాలకుల వారి ఉత్తర్వు లు ఆర్సి నం.3406/డి3-4/02; తేది.03.01.2003 ప్రకారము అర్ధజీతపు సెలవు కారణముగా టైంస్కేల్ వాయిదా వేయరాదు.

ప్రశ్న : **పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థికి రెండు నెలల వయస్సు తగ్గినది. ఆ విద్యార్థి పరీక్షకు హాజరుకావటానికి వయస్సు మినహాయింపు ఎలా పొందాలి? - నాగేశ్వరరావు,** కడప

**జవాబు :** విద్యార్థుల వయస్సు మినహాయింపు యిచ్చే అధికారం జిల్లా విద్యాశాఖాధికారికి వుంది. 300 చలానా, ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌తో సంబంధిత ప్రధానోపాధ్యాయుల ద్వారా జిల్లా విద్యాశాఖాధికారికి పంపుకొని వయస్సు మినహా యింపు పొందవచ్చు.

ప్రశ్న : **నేను 31.10.200లో పదవీ విరమణ చేసియున్నాను. నాకు పెన్షన్ మంజూరులో జాప్యం జరిగి 04.01.2001న మొదటిసారిగా సెక్షన్ ట్రెజరీ ద్వారా విడుదల చేయ బడింది. నా కమ్యూటేషన్ మొత్తం తిరిగి ఎప్పుడు చెల్లిస్తారు. - వినాయక్ శర్మ,** నెల్లూరు

**జవాబు :** మీకు పెన్షన్ విడుదల చేసిన తేదీ నుండి 15 సం॥ల తర్వాత మీ కమ్యూటేషన్ పెన్షన్ కలపబడుతుంది. అంటే 04.01.2016 నుండి మీకు సదరు మొత్తం పెన్షన్‌లో కలుపబడుతుంది.

## పాఠకులకు గమనిక

ఇ-మెయిల్ **(ikyopadhyaya1975@gmail.com)** లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, గ్రామం, జిల్లా పేరు, ఫోన్ నంబరు, ఐక్య ఉపాధ్యాయ చందానంబరు తప్పనిసరిగా వ్రాయాలి. ప్రశ్నలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. జిఓ / మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటియఫ్ కార్యాలయాలను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు.

**నూతనంగా ఎన్నికైన ఆఫీస్ బేరర్స్ :** గౌరవాధ్యక్షులు బి.రవి ప్రసాద్, అధ్యక్షులు ఎం.రవి రెజినోల్డ్, అసోసియేట్ అధ్యక్షులు ఎస్.పాప లింగేశ్వరరావు, కె.మాధవి, ప్రధానకార్యదర్శి టి.జె. జయకుమార్, కోశాధికారి బి.శ్రీనివాసరావు, ఆడిట్ కన్వీనర్ ఎం.దేవదత్తం, ఎన్నికల పరిశీలకులుగా జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్కె సాల్జీ, రాష్ట్ర కార్యదర్శి ఎస్.జయప్రభ హాజరైనారు.

**చిత్తూరు జిల్లా**

### యుటియఫ్ గంగవరం మండల నూతన కార్యవర్గం

**గంగవరం :** గౌరవాధ్యక్షులు ఇలయకుమార్, అధ్యక్షులు ఎ.దయా నందుడు, సహాధ్యక్షులు ఎస్.ఇందిర, సిద్ధయ్య, ప్రధానకార్యదర్శి పి. సుధాకర్‌రెడ్డి, కోశాధికారి ఎం.సుబ్రహ్మణ్యం, కార్యదర్శులు రమేష్ బాబు, టి.బి.కేశవులు, పి.హేమకుమారి, ఇ.శ్రీనివాసులు, వి.రాజారెడ్డి, యోగానందా, భాస్కరయ్య, బావాజాన్, గౌస్‌భాషా, కె. సుబ్రహ్మణ్యం, ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.ప్రసన్నకుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు రాష్ట్ర కార్యదర్శి ఎన్.సోమచంద్రారెడ్డి తెలిపారు. జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ శేఖర్ పాల్గొన్నారు.

**ప్రకాశం జిల్లా**

### మండల శాఖల నిర్మాణాలు పూర్తయిన మండలాలు

**మద్దిపాడు :** గౌరవాధ్యక్షులు ఎస్.నాగేశ్వరరావు, అధ్యక్షులు ఎం. శ్రీనివాసులురెడ్డి, సహాధ్యక్షులు ఎన్.రమేష్‌బాబు, వి.వసంత, ప్రధాన కార్యదర్శి పి.ఏడుకొండలరావు, కోశాధికారి ఎం.వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.

**చినగంజాం :** గౌరవాధ్యక్షులు కె.మాల్యాద్రి, అధ్యక్షులు ఏ.జగదీష్, సహాధ్యక్షులు కె.శ్రీనివాసకుమార్, పి.సరళ, ప్రధాన కార్యదర్శి సిహెచ్. వెంకటేశ్వర్లు, కోశాధికారి ఎన్.చంద్రశేఖర్ ఏకగ్రీవంగ ఎన్నికైనారు.

**కనిగిరి :** గౌరవాధ్యక్షులు కె.పి.పదిలంబాబు, అధ్యక్షులు ఎస్.కె. ఖాజా రహంతుల్లా, సహాధ్యక్షులు యు.రమణయ్య, ఏ.గోవిందమ్మ, ప్రధానకార్యదర్శి ఎం.నారాయణరెడ్డి, కోశాధికారి ఎన్.కిరణ్‌కుమార్ ఎన్నికయ్యారు.

**హెచ్ఎం పాడు :** గౌరవాధ్యక్షులు సిహెచ్.వెంకటసుబ్బయ్య, అధ్యక్షులు జి.వెంకటరెడ్డి, సహాధ్యక్షులు ఎస్.వి.శివకుమార్, బి.లక్ష్మి, ప్రధానకార్యదర్శి ఆర్.వి.నారాయణరెడ్డి, కోశాధికారి ఎస్.కె.ఖాజా మొహిద్దీన్ ఎన్నికయ్యారు.

**పిసి పల్లి :** గౌరవాధ్యక్షులు జి.చెన్నయ్య, అధ్యక్షులు వై.వెంకటేశ్వర రావు, సహాధ్యక్షులు ఎం.రామ సుబ్బారెడ్డి, బి.శారదమ్మ, ప్రధాన కార్యదర్శి ఎస్.కె.పి.ఎం. గౌస్, కోశాధికారి బి.వెంకటేశ్వర్లు ఎన్ని కయ్యారు.

**వెలిగండ్ల :** గౌరవాధ్యక్షులు ఎన్.రమేష్, అధ్యక్షులు ఎన్.వెంకటరెడ్డి, సహాధ్యక్షులు వై.వి.రమణారెడ్డి, ఏ.వి.మారుతిదేవి, ప్రధానకార్యదర్శి ఎస్.కె.ఖాజా రహంతుల్లా, కోశాధికారి డి.హరికేశవ ఎన్నికయ్యారు.

**పామూరు :** గౌరవాధ్యక్షులు ఎం.ఎన్.వి. ప్రసాదు, అధ్యక్షులు బి.మాధవరావు, సహాధ్యక్షులు జి.వి.నారాయణ, ఎస్.కె.రజియా, ప్రధానకార్యదర్శి ఎస్.కృష్ణమోహన్, కోశాధికారి డి.ఉదయ్‌కుమార్ ఎన్ని కయ్యారు.

**కొమరోలు :** గౌరవాధ్యక్షులు జి.ఖాశింవలి, అధ్యక్షులు బి.భాస్కర రెడ్డి, సహాధ్యక్షులు సి.వి.సుబ్బారెడ్డి, ఎస్.ఈశ్వరమ్మ, ప్రధానకార్యదర్శి వై.వెంకటేశ్వర రెడ్డి, కోశాధికారి సిహెచ్.ఆవులరాజు ఎన్నికయ్యారు.

### విలువైన అభ్యుదయ సాహిత్యాన్ని యుటియఫ్‌కి అందజేసిన ఉద్యమ సీనియర్ నాయకులు గుర్రాల

అక్టోబర్ 4న జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, ముక్తేశ్వరం నందు జరిగిన అయినవిల్లి మండలశాఖ కౌన్సిల్ సమావేశంలో భాగంగా ఉద్యమ సీనియర్ నాయకులు గుర్రాల శ్రీరామమూర్తి తన వద్ద దశాబ్దాల నుండి సేకరించిన, కొనుగోలుచేసిన విలువైన అభ్యుదయ సాహిత్యాన్ని యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లాశాఖకు అందజేశారు. ఈ సందర్భం గా జిల్లాశాఖ గుర్రాల శ్రీరామమూర్తిని ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు, ఉద్యమ సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు, గుత్తుల ఆంజనేయులు, రెడ్డి వీరాస్వామి, పివి కృష్ణంరాజు, పివి సూర్య నారాయణ, జిల్లా బాధ్యులు టి.కామేశ్వర రావు, జె.సత్యనారాయణ, పెంకే వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్లు ఎంటివిఎఎస్ సుబ్బారావు, జివి రమణ, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ బిఎన్ వెంకటేశ్వరరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎం. రాంబాబ్, పెన్నాడ శ్రీనివాసరావు, అయినవిల్లి మండలశాఖ బాధ్యులు జి.బంగార్రాజు, బి.శ్రీనివాసరావు, పరిసర మండల బాధ్యులు జె. సాల్మన్‌రాజు, బిబిఆర్ ప్రసాద్, అడబాల రత్నాజీ, యు.శ్రీనివాసరావు, కె.సత్యనారాయణ, పి.మురుగేశ్వరరావు, వాసంశెట్టి లక్ష్మణరావులు పాల్గొన్నారు.

### పి.గన్నవరంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

తూర్పుగోదావరి జిల్లా పి.గన్నవరం మండలం పి.గన్నవరం మెయిన్ ప్రాథమిక పాఠశాలలో అక్టోబర్ 5న అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు కత్తుల ఆనందరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమమునకు మండల తహశీల్దార్ బేబీ జ్ఞానాంబ ముఖ్య అతిథిగా విచ్చేసి సమాజంలో ఉపాధ్యాయ పాత్ర పై చక్కటి సందేశం ఇచ్చి ఉపాధ్యాయులలో ఉత్సాహాన్ని పెంపొందించారు.

ఈ సందర్భంగా 2015 సెప్టెంబర్ 5న మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును, 2015 ఏప్రిల్ 14న అంబేద్కర్ ఫెలోషిప్ జిల్లా స్థాయి అవార్డును పొందిన పాఠశాల సహాయోపాధ్యాయురాలు కె.వి.దుర్గాదేవికి ముఖ్య అతిథి బేబీ జ్ఞానాంబ చేతుల మీదుగా ఘన సన్మానం జరిగింది. సన్మానగ్రహీత కె.వి.దుర్గాదేవిని అభినందిస్తూ ఆమె కృషిని కొనియాడారు. యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె.సురేష్ కుమార్, మండల యుటియఫ్ అధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు జి.రాంబాబు, బి.మీనాకుమారి, ఎన్.ఏడుకొండలు, కదలి శ్రీనివాస్ తదితరులు కె.వి.దుర్గాదేవి అభినందించిన వారిలో ఉన్నారు.

**SMS Alert**

**చందాదారులకు విజ్ఞప్తి :** ఐక్యఉపాధ్యాయ పత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబర్ పోస్టుకార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతి నెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు అవుతుంది. వెంటనే మీకు మెసేజ్ ఆటో జనరేట్ అయి మీ మొబైల్‌కి మెసేజ్ వస్తుంది. పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥ / 10 సం॥ / ఏజెన్సీ ఏదనే వివరం కూడా తెలుపగలరు. **– సంపాదకవర్గం**

# సదస్సులు - సమావేశాలు

## విజయనగరం జిల్లా

### విద్య సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా జిల్లా వర్కుషాపు

నవంబర్ 24న విజయనగరంలో జిల్లా పరిషత్తు మీటింగు హాలులో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.మురళీమోహన్ అధ్యక్షతన వర్కుషాపు జరిగింది. జిల్లాలో 33 మండలాలు, 4 మున్సిపాల్టీల నుండి 204 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు.

వర్కుషాపును ప్రారంభిస్తూ ఉత్తరాంధ్ర ఎంఎల్‌సి ఎంవిఎస్ వర్మ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రభుత్వ, ఉపాధ్యాయుల వైఖరి, సమాజం పాత్ర గురించి చర్చించాలన్నారు. ప్రధానంగా అన్ని ప్రాంతాలలో విద్యపై చర్చ జరుగుతున్న సమయంలో విజయనగరం జిల్లా వర్కుషాపు కర్తవ్యాలు విద్యావికాస వేదికకు ఎంతగానో దోహద పడతాయని అన్నారు. కాంట్రాక్టు ఉద్యోగాలే ఇక వస్తాయని, పాఠశాలల మూత, ఉపాధ్యాయుల కుదింపు ఇక మరింత తీవ్రతరం అవుతుందని అన్నారు. ప్రభుత్వమే విద్యారంగాన్ని బలహీనపరిచే చర్యలను సమాజ భాగస్వామ్యంతో ఎదుర్కోవాలని అన్నారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ నూతన విద్యావిధానం-2015 పేరుతో మరల విద్యారంగంలో సంస్కరణలు తేబోతున్నారని అన్నారు. ఆ క్రమంలోనే జిఓ 53, డిటెన్షన్ విధానం, మీడియం, చాలా రాష్ట్రాలలో సిలబస్‌లు మార్చే పని చేస్తున్నారని అన్నారు. విద్యారంగంలో మతతత్వ ధోరణులు, విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తుల చేతుల్లో పెట్టే విధానాలు తీసుకొస్తున్నారని అన్నారు. విద్యాభివృద్ధికి ఆటంకంగా ఉండే అంశాలను పరిష్కరించేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

అనంతరం జిల్లా విద్య సమగ్రాభివృద్ధికి గల అనుకూల అంశాలు - ఆటంకాలు అనే 20 అంశాలను జిల్లా ప్రధానకార్యదర్శి కె.శేషగిరి ప్రవేశపెట్టారు. మేనేజ్‌మెంట్లవారి, ప్రాంతాలవారి పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు, పాఠశాలల దత్తత, సవర భాషా బోధన వాలంటీర్ల పునరుద్ధరణ వంటి వాటిపై ప్రణాళికను రూపొందించారు.

రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి మాట్లాడుతూ ఎక్కడ స్థానిక సమస్యలు ఉంటాయో వాటిని గుర్తించి ప్రచార ఆందోళనా కార్యక్రమాలు రూపొందించుకోవాలని అన్నారు.

ఈ వర్కుషాపులో రాష్ట్ర కార్యదర్శి డి.రాము, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.కృష్ణారావు, సహాధ్యక్షులు జి.వెంకటరావు, జి.నిర్మల, కోశాధికారి కె.శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు జి.వెంకటరావు, ఎన్.శ్రీరాములు, రమేష్ పట్నాయక్, సత్యశ్రీనివాస్, పి.మధుసూదనరావు, పి.లక్ష్మణరావు, వి.ప్రసన్నకుమార్, జె.ఈశ్వరరావులతోపాటు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. నవంబర్ 8న విద్యావికాస వేదిక (జిల్లా) ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

## తూర్పుగోదావరి జిల్లా

### డిటెన్షన్ విధానాన్ని వ్యతిరేకించాలి

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న డిటెన్షన్ విధానాన్ని వ్యతిరేకించాలని స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షులు నాగటి నారాయణ అన్నారు. యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా డి.వి. రాఘవులు అధ్యక్షతన అమలాపురం అంబేద్కర్ కమ్యూనిటీ హాలునందు అక్టోబర్ 20న జరిగిన జిల్లాస్థాయి విద్యాసదస్సులో నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కొత్త విద్యావిధానం చర్చాపత్రంలో 13 అంశాలు స్కూల్ ఎడ్యుకేషన్‌కి సంబంధించినవి. 20 అంశాలు ఉన్నత విద్యకు సంబంధించినవి ఉన్నాయన్నారు. ఇప్పటికే కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాహక్కు చట్టంలోని ఆర్టికల్ 16ను మార్చి డిటెన్షన్ విధానాన్ని తీసుకురావడానికి ప్రయత్నాలు మొదలు పెట్టాయన్నారు. నూతన విద్యావిధానం పేరిట సిలబస్, కరికులమ్‌నందు మతాన్ని చొప్పిస్తే సహించమన్నారు. పరీక్షల సంస్కరణలలో భాగంగా నిరంతర సమగ్ర మూల్యాంకనం ఉండగా కొత్త విధానం ఎందుకో చెప్పాలన్నారు. ఉపాధ్యాయుల పనితీరును పరీక్షించడానికి ప్రభుత్వం బయోమెట్రిక్ వ్యవస్థను తీసుకురావాలని ఉబలాటపడుతోందని, కాని పర్యవేక్షణా వ్యవస్థను పటిష్టపరిచే చర్యలు తీసుకోవడం లేదన్నారు.

రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ సాధారణ బదిలీల పనితీరు సూచికలలో చాలా అసంబద్ధాలున్నాయని ఆరోపించారు. ఆధార్‌ను సుప్రీంకోర్టు కూడా ఆక్షేపించిన నేపథ్యంలో దానిని కొలమానంగా తీసుకొని రేషనలైజేషన్ చేయడం సహేతుకం కాదన్నారు. బదిలీలకు సంబంధించిన పనితీరు సూచికలు, నియమ నిబంధనలపై క్షేత్రస్థాయి అధికారులకు అవగాహన లేదని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు ఎన్.విశ్వనాథ్, ఎన్.అరుణకుమారి, జిల్లా కార్యదర్శులు ఎం.వెంకటేశ్వరరావు, బేతినీడి శ్రీనివాసరావు, యస్.జ్యోతిబసు, జె.సత్యనారాయణ, పెంకె వెంకటేశ్వరరావు, ఎం.విజయగౌరి, చలపతి, జోగా అప్పారావు, ఎంఆర్‌సి మోహన్ పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### భావప్రకటనా స్వేచ్ఛను కాపాడుకుందాం

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ గుంటూరు జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన బ్రాడీపేటలోని సంఘ కార్యాలయంలో నవంబర్ 1వ తేదీన నిర్వహించారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు మాట్లాడుతూ రాబోయే నెలరోజుల్లోగా మండల మహాసభలు పూర్తిచేసి, నిర్మాణం పటిష్టపర్చుకోవాలన్నారు. ఇటీవల కాలంలో అభ్యుదయ సాహిత్యంపై సాహితీవేత్తలపైనా దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాదిన్నరకాలంలో దబోల్కర్, పన్సారే, కల్‌బుర్గీలను హత్య చేశారన్నారు. మాజీ శాసన మండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారం చేపట్టాక మతపరమైన అసహనం పెరిగి చివరికిది భౌతిక దాడులకు దారితీస్తుందన్నారు.

